Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారము

RNI No.52722/90 సంపుటి : 32 సంచిక : 204 విశాఖపట్నం, 26 మే 2023 శుక్రవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

డెహ్రాడూన్ - ఢిల్లీ వందే భారత్ ఎక్స్ ప్రెస్

విజయవాడ, (పీఐబీ): డెహ్రాడూన్ నుంచి ఢిల్లికి వందే భారత్ ఎక్స్ ప్రెస్ ను ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు వీడియో కాన్ఫ రెన్స్ ద్వారా జెండా ఊపి ప్రారంభించారు. కొత్తగా విద్యుదీకరణ చేసిన రైలు మార్గాలను జాతికి అంకితం చేసిన ప్రధాన మంత్రి, ఉత్తరాఖండ్ ను నూరు శాతం విద్యుత్ రైలు మార్గాల (100% ఎలక్ట్రిఫ్రాక్షన్) రాష్ట్రంగా ప్రకటించారు.

డెహ్రాడూన్ - ఢిల్లీ మధ్య వందే భారత్ ఎక్స్ ప్రెస్ ప్రారంభ శుభ సందర్భంగా ఉత్తరాఖండ్‌కు చెందిన ప్రతి ఒక్కరినీ ప్రధాన మంత్రి అభినందించారు. ఈ రైలు దేశ రాజధానిని ఉత్తరాఖండ్ లోని దేవ్ భూమితో కలుపుతుందని అన్నారు. రెండు నగరాల మధ్య ప్రయాణ సమయం మరింత తగ్గుతుందని, అన్ బోర్డ్ సౌకర్యాలు ఆహ్లాదకరమైన ప్రయాణ అనుభూతిని కలిగిస్తాయని ఆయన తెలియజేశారు.

జపాన్, పపువా న్యూగినియా, ఆస్ట్రేలియా దేశాల్లో తన మూడు దేశాల పర్యటన గురించి ప్రస్తావిస్తూ, ప్రపంచం భారత్ వైపు ఎన్నో ఆశలతో చూస్తోందని ప్రధాని ఉద్ఘాటించారు. "ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం, పేదరికంపై పోరాడటంలో భారతదేశం ప్రపంచానికి ఒక ఆశాకిరణంగా మారింది" అని ప్రధాన మంత్రి తన ప్రసంగంలో పేర్కొన్నారు.

కరోనావైరస్ మహమ్మారిని భారతదేశం ఎదుర్కొనడం, దేశంలో చేపట్టిన ప్రపంచంలోనే అతిపెద్ద వ్యాక్సినేషన్ క్యాంపెయిన్ గురించి కూడా ఆయన ప్రస్తావించారు. ప్రపంచం నలుమూలల నుంచి ప్రజలు భారత్ కు రావాలనుకుంటున్న ప్రస్తుత పరిస్థితులను ఉత్తరాఖండ్ వంటి అందమైన రాష్ట్రాలు

(మిగతా 2లో)

జీవీఎల్ నడకకు విశేష స్పందన

సెంట్రల్ పార్కు ప్రాంగణంలో ఎంపీ జీవీఎల్ నరసింహారావుతో పాటు దాడి సత్యనారాయణ, రామ్‌కుమార్, విష్ణుకుమార్ రాజు, రవీంద్రరెడ్డి, విశాఖ సమాచారమ్ ప్రతినిధి వీరభద్రరావు.

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు మిత్ర బృందంతో కలిసి గురువారం ఉదయం ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలోని సెంట్రల్ పార్కులో ఉదయపు నడక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన వాకర్స్ క్లబ్ సభ్యులు, యోగా సభ్యులు, ఇతర ప్రజానీకంతో తీరికగా చర్చించారు. సెంట్రల్ పార్కును నిత్యం వినియోగించుకునేవారు అక్కడ ఎదురవుతున్న సమస్యల గురించి జీవీఎల్‌కు వివరించి కలెక్టర్‌తో మాట్లాడి పరిష్కరించవలసిందిగా కోరారు.

1. కుక్కల బెడద: సెంట్రల్ పార్కు ప్రాంగణంలో ఊరకుక్కల బెడద అధికంగా ఉందని, తెల్లవారుజామున తెలియక దారిలో పడుకున్న కుక్కను తొక్కితే అది వెంటనే కరుస్తూ మీద పడిపోతోందని, ఇక్కడ సెక్యూరిటీ గార్డులు వాటిని పట్టించుకోవడం లేదని, కొందరు వ్యక్తులు కుక్కలతో సహా నడకకు వస్తున్నారని, ఆ కుక్కలు మలమూత్రాలతో వాకింగ్ ఏరీనాను పాడుచేస్తున్నాయని, అలా తీసుకువచ్చే వారు ఆ ప్రాంతాన్ని శుభ్రం చేయడం లేదని కూడా నడకరులు ఆయనకు ఫిర్యాదు చేశారు. జీవీఎల్ పర్యటిస్తున్న సమయంలో ఒక సెక్యూరిటీ గార్డు గొలుసుతో ఒక కుక్కను పట్టుకొని ఉండగా యోగా ప్రాంగణంలో మరికొన్ని కుక్కలు సేదతీరడం కనిపించింది.

2. నీళ్లలేని మరుగుదొడ్లు : మరుగుదొడ్లు నిర్మించారుగాని వాటి నిర్వహణ శుభ్రంగా లేదని, ముఖ్యంగా నీటి సౌకర్యం వినియోగంలో లేదని, నీరు లేక మరుగుదొడ్లను ప్రజలు వినియోగించలేకపోతున్నారని నడకరులు ఫిర్యాదు చేశారు. ప్రాంగణంలో మొక్కలు నీరు లేక జీవాన్ని కోల్పోయి ఉండడం కూడా వారు చూపించారు.

3. విశ్రాంతి ప్రాంగణం : నడకరులు అలసిపోతే సేదతీరడానికి, వర్షం పడితే నిలబడడానికి తగిన విశ్రాంతి ప్రాంగణం లేదని, విశాఖ నగరానికే ఆకర్షణీయ ప్రదేశంగా చెప్పుకోబడుతున్న సెంట్రల్ పార్కులో వసతులు సంతృప్తికరంగా లేవని, వీఎంఆర్‌డీఏ కమిషనర్ బాధ్యతలు నిర్వర్తిస్తున్న కలెక్టర్ దృష్టికి ఈ సమస్యలను తీసుకువెళ్లాలని జీవీఎల్‌ను వారు కోరారు.

జీవీఎల్‌తో నడక అద్యంతం గంటసేపు ఉత్సాహభరితంగా నడిచింది. ఆయనతో బాటు మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ, బీజేపీ నగర అధ్యక్షులు మేడపాటి రవీంద్రారెడ్డి, విశాఖ దక్షిణ నియోజకవర్గ బీజేపీ నాయకులు కొప్పల రామ్‌కుమార్, ఆయన బృందం ఉత్సాహంగా నడిచారు. మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ వైసీపీ రాష్ట్ర కార్యదర్శి అయినప్పటికీ ఆయన ప్రతీదినం అక్కడ నడక సాగిస్తూ ఉంటానని, ఎంపీతో కలిసి కాసేపు నడవడం ఆనందంగా ఉందని అన్నారు. ప్రజాప్రతినిధులంతా ఈ విధంగా ఏదో ఒక కారణంతో ప్రజలతో నేరుగా సంబంధాలు నిర్వహించాలని, సెంట్రల్ పార్క్ సమస్యల పరిష్కారానికి తాను కూడా కృషి చేస్తానని అన్నారు.

దేశానికే ఆదర్శం జగనన్న పాలన

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పరిపాలనా వికేంద్రీకరణతో గ్రామాభ్యుదయానికి పెద్దపీట వేస్తూ సాగుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పరిపాలన దేశానికే ఆదర్శంగా నిలిచిందని అనకాపల్లి పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ బివి సత్యవతి తెలిపారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఎంపీ ఫెసిలిటేషన్ సెంటర్ ను ఆమె ప్రారంభించారు. వినాయక పూజ చేసి రూ 60 లక్షల ఎంపీ నిధులతో ఎలమంచిలి నియోజకవర్గంలో చేపట్టే అభివృద్ధి పనుల దస్త్రంపై తొలి సంతకం చేశారు. సచివాలయ వ్యవస్థతో సంక్షేమ పథకాలు ప్రజల వద్దకే తీసుకువెళ్తూ, రైతు భరోసా కేంద్రాలు, వెల్నెస్ సెంటర్లు గ్రామాలలోనే ఏర్పాటు చేస్తున్నారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల తో పాటు, రాష్ట్రం అందించే వివిధ సంక్షేమ పథకాలను పారదర్శకంగా అందిస్తున్న ముఖ్యమంత్రి పేద లకు వారి ఇళ్లకు వెళ్లి అందజేస్తున్నారని చెప్పారు. జగన్మోహన్ రెడ్డి జిల్లాకు రెండు కీలకమైన మంత్రి పదవులు ఇచ్చి జిల్లా అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నారు అన్నారు. ప్రభుత్వం చేసిన పథకాలను అమలు చేసే కార్యనిర్వాహక కేంద్రమైన కలెక్టర్ కార్యాలయంలో ఈరోజు తన కార్యాలయం ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు. ఇప్పటివరకు జిల్లా అభివృద్ధి లో భాగంగా రూ 10 కోట్లు ఖర్చుపెట్టి వివిధ సంక్షేమ అభివృద్ధి పథకాలు పూర్తి చేసామన్నారు. నీటిపారుదల రోడ్లు సొరకట్ట, భ్రజల, భవన నిర్మాణం మొదలైన పనులకు ఖర్చు చేయడం జరిగిందన్నారు.20

(మిగతా 2లో)

పారిశుద్ధ్య పనులపై కమిషనర్ క్లాస్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): పారిశుద్ధ్య పనులు సమన్వయంతో నిర్వహించాలని జివిఎంసి కమిషనర్ సి ఎం సాయికాంత్ వర్మ పేర్కొన్నారు. గురువారం ఆయన 5వ జోన్, 52వ వార్డులోని శాంతినగర్ తదితర ప్రాంతాలలో డిప్యూటీ మేయర్ జయ్యాని శ్రీధర్, జోనల్ కమిషనర్ ఆర్ జి వి కృష్ణతో కలిసి పర్యటించారు. పర్యటనలో బాగంగా జయ్యాని శ్రీధర్ వార్డులోని పలు సమస్యలను, జరగవలసిన పలు అభివృద్ధి కార్యక్రమాలను కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు.

వార్డు పరిధిలో ఓపెన్ డ్రెయిన్లు, సి సి రోడ్లు, పారిశుద్ధ్యం, టౌన్ ప్లానింగ్, ఇంజినీరింగ్ పనులను

(మిగతా 2లో)

అనకాపల్లిలో అగ్రి ఇంక్యుబేషన్ సెంటర్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి ఆర్ ఏ ఆర్ ఎస్ లో మూడున్నర కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న అగ్రి ఇంక్యుబేషన్ సెంటర్ నిర్మాణం పనులకు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి అనకాపల్లి శాసనసభ్యుల గుడివాడ అమర్నాథ్, అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బి.వి సత్యవతి గురువారం శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో భాగంగా వారికి పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ జాహ్నవి, డాక్టర్ కే విష్ణుమూర్తి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్, పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు

అన్ని అంశాలనూ ఆమోదించిన స్థాయీ సంఘం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ స్థాయీ సంఘ సమావేశం గురువారం స్థాండింగ్ కమిటీ చైర్పర్సన్ గొలగాని హరి వెంకట కుమారి అధ్యక్షతన జివిఎంసి స్థాయీ సంఘ సమావేశ మందిరంలో నిర్వహించారు. స్థాయీ సంఘం అజెండాలో 47 అంశాలు, 15 టేబుల్ అంశాలు పొందుపరిచారని, అందు టేబుల్ అంశాలతో పాటు అన్ని అంశాలు ఆమోదం పొందాయని చైర్పర్సన్ తెలిపారు. అందు ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించి దాదాపు రూ.661.08 లక్షల పనులకు ఆమోదం తెలిపారన్నారు. రెవెన్యూ విభాగానికి చెందినా లీజుల పొడిగింపు తో పాటు తదితర అంశాలను ఆమోదించారన్నారు.

ఈ సమావేశంలో స్థాయి సంఘం సభ్యులతో పాటు డిసి(రెవెన్యూ) ఫణిరాం, కార్యదర్శి నల్లనయ్య, జోనల్ కమిషనర్లు విజయలక్ష్మి, శివప్రసాద్, సింహాచలం, మల్లయ్య నాయుడు, కార్యనిర్వాహక ఇంజనీర్లు, అసిస్టంట్ ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ తదితరులు పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయిలు)

డెహ్రాడూన్ - ఢిల్లీ వందే భారత్ ఎక్స్ ప్రెస్

సద్వినియోగం చేసుకోవాలని ప్రధాని అన్నారు. వందే భారత్ రైలు కూడా ఉత్తరాఖండ్ కు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడానికి దోహదపడుతుందని శ్రీ మోదీ చెప్పారు.

కేదార్ నాథ్ ను తాను సందర్శించిన విషయాన్ని ప్రస్తావిస్తూ 'ఈ దశాబ్దం ఉత్తరాఖండ్ దశాబ్దం కాబోతోంది' అని ఆ సందర్భంగా చేసిన ప్రకటనను ప్రధానమంత్రి గుర్తు చేసుకున్నారు. శాంతిభద్రతలను పటిష్ఠంగా ఉంచుతూ రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనించడాన్ని ఆయన కొనియాడారు.

'ప్రపంచ ఆధ్యాత్మిక చైతన్యానికి దేవభూమి కేంద్రంగా ఉంటుంది' అని ప్రధాని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సామర్థ్యాన్ని అందిపుచ్చుకునేందుకు కృషి చేయాల్సి ఉంటుందని ఆయన అన్నారు. చార్ ధామ్ యాత్రకు యాత్రికుల సంఖ్య పాత రికార్డులను బద్దలు కొడుతూనే ఉందని ఆయన పేర్కొన్నారు. బాబా కేదార్ దర్శనం, హరిద్వార్ లో కుంభమేళా/ అర్ధ కుంభమేళా, కన్వర్ యాత్రకు వచ్చే భక్తుల గురించి కూడా ఆయన మాట్లాడారు. చాలా రాష్ట్రాలకు ఇంతమంది భక్తులు రావడం లేదని, ఇది ఒక వరంతో పాటు బృహత్తర కార్యమని ఆయన అన్నారు.

ఈ 'భగీరథ' పనిని సులభతరం చేయడానికి డబుల్ ఇంజిన్ ప్రభుత్వం రెట్టింపు శక్తి, రెట్టింపు వేగంతో పనిచేస్తోందని ఆయన అన్నారు.

అభివృద్ధికి తొమ్మిది ఆణిముత్యాలు అయిన 'నవరత్నాలకు' ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ప్రధాని మంత్రి చెప్పారు. కేదార్ నాథ్ -బద్రీనాథ్ ధామ్ లో రూ.1300 కోట్లతో పునరుద్ధరణ ప్రాజెక్ట్ తొలి రత్న అని చెప్పారు. రెండోది, గౌరీకుండ్-కేదార్ నాథ్, గోవింద్ ఘాట్-హేమ్ కుంత్ సాహెబ్ వద్ద రూ.2500 కోట్లతో రోప్ వే ప్రాజెక్టు. మూడవది, మానస్ ఖండ్ మందిర్ మాల కార్యక్రమం కింద కుమావున్ లోని పురాతన దేవాలయాల పునరుద్ధరణ,

నాలుగవది, రాష్ట్రవ్యాప్తంగా హోమ్ స్టేను ప్రోత్సహించడం, రాష్ట్రంలో 4000కు పైగా హోమ్ స్టేలు నమోదయ్యాయి. ఐదవది, 16 ఎకోటూరిజం ప్రదేశాల అభివృద్ధి.

ఆరవది, ఉత్తరాఖండ్ లో ఆరోగ్య సేవల విస్తరణ. ఉధమ్ సింగ్ నగర్ లో త్వరలో ఎయిమ్స్ శాటిలైట్ సెంటర్ ఏర్పాటు,

ఏడోది, రూ.2000 కోట్ల తెహ్రీ సరస్సు అభివృద్ధి ప్రాజెక్టు. ఎనిమిదవది, యోగా, అడ్వెంచర్ టూరిజం రాజధానిగా హరిద్వార్ రిషికేష్ అభివృద్ధి. ఇక తొమ్మిదవది, చివరిది తనక్ పూర్ బాగేశ్వర్ రైలు మార్గం.

రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కల్పనకు కొత్త ఊపునిస్తూ ఈ నవరత్నాలను పటిష్టం చేస్తున్నామని చెప్పారు. రూ.12 వేల కోట్లతో చార్ ధామ్ మహాపరియోజన పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఢిల్లీ - డెహ్రాడూన్ ఎక్స్ ప్రెస్ వే ప్రయాణాన్ని వేగవంతంగా, సులభతరం చేస్తుంది. ఉత్తరాఖండ్ లో రోప్ వే కనెక్టివిటీ గురించి కూడా ఆయన మాట్లాడారు. "పర్వత మాల ప్రాజెక్టు రాబోయే రోజుల్లో రాష్ట్ర దశ, దిశను మార్చబోతోంది", అని ఆయన అన్నారు.

రూ.16,000 కోట్లతో రిషికేశ్- కర్ణప్రయాగ్ రైల్ ప్రాజెక్టును 2-3 ఏళ్లలో పూర్తి చేస్తామని చెప్పారు. ఈ ప్రాజెక్టు ఉత్తరాఖండ్ లో ఎక్కువ భాగాన్ని అందుబాటులోకి తీసుకురావడంతో పాటు పెట్టుబడులు, పరిశ్రమలు, ఉపాధి అవకాశాలను పెంచుతుంది.

కేంద్ర ప్రభుత్వం సహకారంతో ఉత్తరాఖండ్ టూరిజం, అడ్వెంచర్ టూరిజం, సినిమా షూటింగ్ డెస్టినేషన్ , వెడ్డింగ్ డెస్టినేషన్ ల హబ్ గా ఎదుగుతోందని ప్రధాన మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలు ప్రపంచం నలుమూలల నుంచి సందర్శకులను ఆకర్షిస్తున్నాయని, వందే భారత్ ఎక్స్ ప్రెస్ వారికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ప్రయాణించే వారికి రైలు ప్రయాణం మొదటి ఎంపికగా మారిందని, వందే భారత్ క్రమంగా రవాణా సాధనంగా మారుతోందని ప్రధాని పేర్కొన్నారు.

"21 వ శతాబ్దపు భారతదేశం మౌలిక సదుపాయాల సామర్థ్యాన్ని పెంచడం ద్వారా అభివృద్ధిలో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించగలదు" అని ప్రధాన మంత్రి అన్నారు. గత ప్రభుత్వాలు అవినితి , వారసత్వ రాజకీయాలలో మునిగితేలుతూ మౌలిక సదుపాయాల ప్రాముఖ్యతను అర్థం చేసుకోలేక పోయాయని ఆయన అన్నారు. భారతదేశంలో హైస్పీడ్ రైళ్లకు సంబంధించి గత ప్రభుత్వాలు భారీ వాగ్దానాలు చేసినప్పటికీ, కనీసం రైలు నెట్వర్క్ నుండి మానవరహిత గేట్లను తొలగించడంలో కూడా అవి విఫలమయ్యాయని, రైలు మార్గాల విద్యుదీకరణ పరిస్థితి మరింత అధ్వాన్నంగా ఉందని ప్రధాన మంత్రి అన్నారు. 2014 నాటికి దేశంలోని రైలు నెట్ వర్క్ లో మూడింట ఒక వంతు మాత్రమే విద్యుదీకరణ జరిగిందని, అందువల్ల వేగంగా నడిచే రైలు గురించి ఆలోచించడం అసాధ్యమని ప్రధాన మంత్రి తెలియజేశారు. "2014 తరువాత రైల్వేలను మార్చడానికి సర్వతోముఖ కృషి ప్రారంభమైంది" అని ప్రధాన మంత్రి పేర్కొన్నారు. దేశంలో తొలి హైస్పీడ్ రైలు కలను సాకారం చేసే పనులు ముమ్మరంగా ప్రారంభమయ్యాయని, సెమీ హైస్పీడ్ రైళ్ల కోసం మొత్తం నెట్ వర్క్ ను సిద్ధం చేస్తున్నామని చెప్పారు. 2014కు ముందు సగటున ప్రతి సంవత్సరం 600 కిలోమీటర్ల రైలు మార్గాలు విద్యుదీకరణ అయ్యేవని, నేడు ప్రతి సంవత్సరం 6 వేల కిలోమీటర్ల రైల్వే లైన్ల విద్యుదీకరణ జరుగుతోందని ప్రధాన మంత్రి తెలియజేశారు. "ప్రస్తుతం దేశంలోని రైల్వే ట్రాక్ నెట్ వర్క్ లో 90 శాతానికి పైగా విద్యుదీకరణ పూర్తయింది. ఉత్తరాఖండ్ లో మొత్తం 100 శాతం విద్యుదీకరణ సాధించాం" అని ప్రధాన మంత్రి తెలియజేశారు.

సరైన ఉద్దేశం, విధానం, అంకితభావంతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ప్రధాని కొనియాడారు. 2014తో పోలిస్తే రైల్వే బడ్జెట్ లో ఇచ్చిన మద్దతు వల్ల ఉత్తరాఖండ్ కు నేరుగా లబ్ధి చేకూరిందన్నారు. 2014కు ఐదేళ్ల క్రితం రాష్ట్ర సగటు బడ్జెట్ రూ.200 కోట్లలోపే ఉండేదని, నేడు రైల్వే బడ్జెట్ ఒక్కటే రూ.5 వేల కోట్లుగా ఉందని, ఇది 25 రెట్లు పెరిగిందని అన్నారు. కనెక్టివిటీ లేకపోవడం వల్ల గ్రామాల ప్రజలు వలస వెళ్లిన కొండప్రాంత రాష్ట్రంలో కనెక్టివిటీ ప్రాముఖ్యతను ప్రధాన మంత్రి నొక్కిచెప్పారు . రాబోయే తరాలకు ఆ ఇబ్బందిని నివారించాలని ప్రభుత్వం కోరుకుంటోందని స్పష్టం చేశారు. మన సరిహద్దులను సులభంగా చేరుకోవడానికి అధునిక కనెక్టివిటీ కూడా ఎంతగానో ఉపయోగపడుతుందని, దేశాన్ని రక్షించే సైనికులకు ఏ విధంగానూ అసౌకర్యం కలిగించరాదని ఆయన పేర్కొన్నారు.

ప్రసంగాన్ని ముగిస్తూ, ఉత్తరాఖండ్ అభివృద్ధికి డబుల్ ఇంజిన్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఉత్తరాఖండ్ వేగవంతమైన అభివృద్ధి ఫలితాలను అందిస్తుందని శీఘ్రతర అభివృద్ధికి కూడా దోహద పడుతుందని ప్రధాన మంత్రి అన్నారు. దేశ పురోగమనం ఇప్పుడే ఆగిపోదని, దేశం అభివృద్ధి ఇప్పుడే వేగం పుంజుకుందని అన్నారు. యావత్ దేశం వందేభారత్ వేగంతో ముందుకు వెడుతోందని, ఇంకా ముందుకు సాగుతుందని ప్రధాన మంత్రి ముగించారు.

దేశానికే ఆదర్శం జగనన్న పాలన

దత్తత గ్రామాలలో సోలార్ లైట్లు వేయడం జరిగిందన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి పి వెంకటరమణ, ముఖ్య ప్రణాళిక అధికారి జి రామారావు మాట్లాడారు. ఎంపీ వివిధ శాఖల అధికారులను సన్మానించగా వారు ఎంపీ నీ సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విష్ణుమూర్తి, పి ఆర్ ఈ ఈ వీరం నాయుడు, సచివాలయాల ప్రత్యేక అధికారి మంజులవాణి, మత్స్య శాఖ జెడి లక్ష్మణరావు, ఈఈ ఆర్డబ్ల్యూఎస్ తదితర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులపై కమిషనర్ క్లాస్

కమిషనర్ నేరుగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సచివాలయ సిబ్బందికి పలు సూచనలు చేశారు. పారిశుద్ధ్య పనులపై అలసత్వం ప్రదర్శిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అదే విధంగా అయా ప్రాంతాలలో ఉన్న గ్రీన్ బెల్ట్ లో ఏర్పాటు చేసిన వాకింగ్ ట్రాక్ ను పరిశీలించిన ఆయన అభివృద్ధి విషయంలో ప్రజలు సహకరించాలని సూచించారు. రానున్న వర్షాకాలం నేపథ్యంలో ముందస్తు చర్యలలో బాగంగా అయా ప్రాంతాలలో ప్రధాన గెడ్డలో పూడిక తీసివేత పనులు ప్రారంభించాలని ఆదేశించారు.

ఆయన వెంట డి. ఇ. ఏడుకొండలు, సహాయ వైద్యాధికారి డాక్టర్ ఏ. రాజేష్, సచివాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

కంప్యూటర్ నైపుణ్య పరీక్షకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఈ నెల 26 వ తేదీన ఎపిపిఎస్సి నిర్వహిస్తున్న కంప్యూటర్ నైపుణ్య పరీక్ష ప్రశాంతంగా జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లను చేయాలని జిల్లా రెవిన్యూ అధికారి ఎస్ శ్రీనివాస మూర్తి అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం పరీక్ష ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో డిఆర్ఓ తన ఛాంబర్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ/వార్డు సెక్రటేరియట్ ఫంక్షనరీలలోని ఉద్యోగులకు పంచాయతీ రాజ్ విభాగంలో పంచాయతీ సెక్రటరీ (గ్రేడ్-%ఎ%, రెవెన్యూ శాఖలో గ్రామ రెవెన్యూ అధికారి (గ్రేడ్-%××%, విఆర్ఓ (గ్రేడ్-%× , సూపర్ న్యూమరీ/డైరెక్టరేట్‌లలో కారుణ్య ప్రాతిపదికన నియమితులైన ఉద్యోగుల కోసం ఎపిపిఎస్సి కంప్యూటర్ నైపుణ్య పరీక్ష నిర్వహిస్తుందని తెలిపారు. ఈ పరీక్ష పెదగంట్యాడలో గల ఎస్వీఎస్ టెక్నాలజీ అండ్ సొలుషన్స్ కేంద్రంగా జరుగుతుందని , 402మంది అభ్యర్థులు హాజరుకానున్నారని తెలిపారు. పరీక్ష నాలుగు షిఫ్టులలో జరుగుతుందని ఉదయం 9.30 నుండి 10.00, మధ్యాహ్నం 12.00 నుండి 12.30 , 2.30 నుండి 3.00, 5.00 నుండి 5.30 వరకు జరుగుతుందన్నారు . పరీక్ష మొదలయ్యే గంట సమయం ముందు నుంచి కేంద్రంలోనికి అనుమతించడం జరుగుతుందన్నారు . పరీక్ష కేంద్రం వద్ద పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులకు తెలిపారు .

ఈ సమావేశంలో రెవిన్యూ , మున్సిపల్ , విద్యుత్ శాఖ , పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

సిమామ్ 2023 - సిమాట్స్ ఇంజనీరింగ్ యొక్క వైభవం

చెన్నై, (విశాఖ సమాచారమ్): విద్యార్థులు, అధ్యాపకులు మరియు స్థానికులు కళాత్మక తేజస్సు మరియు సాంస్కృతిక వైభవాన్ని మంత్రముగ్ధులను చేసే ప్రదర్శనతో సిమాట్స్ ఇంజనీరింగ్ వార్షిక సాంస్కృతిక ఉత్సవం సిమామ్ 2023 అత్యున్నత స్థాయికి చేరుకుంది. ఇది అత్యంత ప్రసిద్ధ సాంస్కృతిక & క్రీడా ఉత్సవాల్లో ఒకటి మరియు సవీత ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ అండ్ టెక్నికల్ సైన్సెస్ (SIMATS) కు గర్వించదగినది. విశాలమైన సిమాట్స్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగిన సిమామ్ అద్భుతమైన విజయాన్ని సాధించింది, వైవిధ్యం, ప్రతిభ మరియు సృజనాత్మక వ్యక్తీకరణ యొక్క సారాంశాన్ని ఘనంగా చాటింది.

ఆన్-స్టేజ్ మరియు ఆఫ్-స్టేజ్ ఈవెంట్‌ల కలయికతో కూడిన నృత్య ప్రదర్శనల నుండి మనసును కదిలించే సంగీత ప్రదర్శనల వరకు కలగలిపిన మహోన్నత కార్యక్రమం సిమామ్ 2023. ఈ కార్యక్రమం సిమాట్స్ ఇంజనీరింగ్ విద్యార్థి సమన్వయకర్తలచే నిర్వహించబడినది. రాక్‌స్టార్ డీఎస్పీ, వరలక్ష్మి శరత్‌కుమార్, కుక్ విత్ కోమలి ద్వారా ప్రసిద్ధమైన సంతోష్ ప్రతాప్ వంటి తారలతో పాటు మన గౌరవనీయ దర్శకులు డాక్టర్ దీపక్ నల్లస్వామి, డాక్టర్ రమ్య దీపక్, సిమాట్స్ వైస్ ఛాన్సలర్ డాక్టర్ చదరం శివాజీల సమక్షంలో యువ ప్రతిభావంతులు తమ నైపుణ్యం ప్రదర్శించారు.

సిమామ్ యొక్క ప్రధాన ఆకర్షణలలో ఒకటి ఎలక్ట్రిఫైయింగ్ డ్యాన్స్ పోటీ, ఇక్కడ ప్రతిభావంతులైన బృందాలు రాజ్యాసి, అథర్వ్, ముహాల్, సముద్రాస్ మరియు ధీరస్‌లు తమ రిథమిక్ శక్తిని ప్రదర్శించారు మరియు తమ నృత్య రీతులతో ప్రేక్షకులను ఆకర్షించారు. శాస్త్రీయ మరియు సమకాలీన నృత్య రూపాల కలయిక వీక్షకులను విస్మయానికి గురిచేసింది.

ఈ సంవత్సరం సిమామ్ 2023 ముగిసింది. ఈ కార్యక్రమం కు హాజరైనవారు జీవితకాలం పాటు నిలిచిపోయే జ్ఞాపకాలను సొంతం చేసుకున్నారు. SIMATS ఇంజనీరింగ్ యొక్క సాంస్కృతిక ఉత్సవం సిమామ్ 2023 అద్భుతమైన, సృజనాత్మకత, ప్రతిభ మరియు వ్యక్తత యొక్క చురుకైన స్ఫూర్తికి మరపురాని వేడుకగా మరోసారి నిరూపించబడింది. డ్రీమ్ బ్రైట్స్ ఈవెంట్స్, చెన్నై యొక్క CEO మరియు సిమాట్స్ ఇంజనీరింగ్ పూర్వ విద్యార్థి శ్రీ అరుణాచలం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

శ్వాసకోశ వ్యాధులకు ఉపశమనం

- 40 సంవత్సరాలు పైబడిన ప్రతీ ఒక్కరికి రక్తాన్ని సక్రమంగా ప్రసరించేలా చూసుకునే అవసరం ఉంది.
- మీ రక్తం నిర్ణీత వేగంతో శరీరంలోని ప్రతీ భాగానికి అందేలా చూసుకోవాలంటే మీకు వివిధ వన మూలికలతో కూడిన ప్రత్యేక ఔషధం సేవించవలసిన అవసరం ఉంది.

కార్డోరియం ప్లస్

మన రక్త ప్రసరణను సమతుల్యం చేయడమే కాకుండా గుండెలోని రక్త నాళములు, మెడకు యందలి రక్త నాళములు మరియు శ్వాసకోశములు యందలి నాడులను దృఢంగా చేస్తుంది. వీటిలో ఉండే అడ్డంకులను త్వరితంగా అరగదీస్తుంది. ఫలితంగా మీరు గుండెపోటు, పక్షవాతం, ఉబ్బసం వంటి వ్యాధులు రాకుండా నివారించుకోగలుగుతారు. ఇప్పటికే బాధపడుతుంటే సంపూర్ణంగా బయిటపడగలుగుతారు.

కావల్సిన వారు సంప్రదించండి:

9393949347

అన్ని గ్రామాలలోను, పట్టణాలలోను ప్రైవేట్ ప్రాక్టీస్ నిర్వహించే ఆర్ఎంపీ, పీఎంపీ, డీపీఎంపీ, బీపీఎంఎస్, హోమియో, నేచురోపతి, ఆల్టర్‌నేటివ్ మెడిసిన్, బీపీటీ అర్హతలు కలిగిన వైద్యులు, సాంప్రదాయ మూలికావైద్యం చేయువారు డీలర్‌షిప్ కొరకు సంప్రదించండి.స్వయం ఉపాధి పథకం కింద అలకనందా ఉత్పత్తులు విక్రయించగోరువారు కూడా సంప్రదించండి.

90 రోజుల కోర్సు కేవలం రూ. 2700/- మాత్రమే.

మీరు వాడండి- మిగిలిన వారిచే కూడా వాడించండి.

అందరూ ఆరోగ్యంగా ఉండండి.

జనహిత ట్రస్ట్(రి)

9-3-16, పిఠాపురం కోలని,

విశాఖపట్నం- 530003

ఫోన్: 8247526179

విశాఖ సమాచారమ్

శుక్రవారం 26-05-2023

నిర్లక్ష్యపు నీడలో చిన్నపరిశ్రమలు

భారతదేశంలో సుమారు 20 కోట్ల మంది ప్రజలకు చిన్నతరహా పరిశ్రమలు ఉపాధిని కల్పిస్తున్నాయి. స్వయం ఉపాధిగా యజమానులు భావిస్తుంటే తమ నైపుణ్యానికి చిరునామాగా కార్మికులు భావిస్తున్నారు. మనదేశంలో నిర్లక్ష్యానికి గురికాబడిన రంగాలలో చిన్నపరిశ్రమల రంగం కూడా ఒకటి. ఆర్థిక వనరులను సంతృప్తిగా ఏర్పాటు చేయడంలోనూ, నిర్వహణకు అవసరమైన సమయాలలో తడుపరి ఆర్థిక సాకారం అందించడంలోనూ ప్రభుత్వాలు గాని, బ్యాంకులు గాని దాదాపుగా విఫలమయ్యాయనే చెప్పవచ్చు. గతంలో చిన్నతరహా పరిశ్రమలకు మార్కెటింగ్ సహకారం అందించేందుకు కేంద్రప్రభుత్వం కొన్ని పథకాలు ప్రవేశపెట్టింది. కానీ వాటి గురించి సంబంధిత వ్యక్తులలో అవగాహన కల్పించే విషయంలో గాని, ఆయా ప్రభుత్వ శాఖలనుండి ప్రోత్సాహం లేదా కొనుగోలు సహకారం అందించే విషయంలో గాని అధికారులు సహకరించని కారణంగా చాలా పరిశ్రమలు తగిన ఫలితాలను పొందలేకపోయాయి.

పారిశ్రామిక రంగం దేశ సామర్థ్యాన్ని, నైపుణ్యాన్ని తయారీ పటమను ప్రతిబింబిస్తుందని మేక్ ఇన్ ఇండియా కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సందర్భంలో ప్రధాని ఉద్ఘాటించారు. ఆయన ఆశయాన్ని, ఆశను కొన్ని పరిశ్రమలు ఆచరణలోకి తెచ్చాయేమో గాని చిన్నతరహా పరిశ్రమలు మనరాష్ట్రంలోనూ, ప్రత్యేకించి విశాఖ నగరంలోనూ తగినంతగా నిలదొక్కుకోలేక పోతున్నాయి. పరిశ్రమల శాఖలో తగినంత మంది అధికారులను నియమించి పరిశ్రమలకు సహకారం అందించేందుకు మూడు దశాబ్దాలుగా ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయి. సబ్సిడీ విషయంలోగాని, అనుమతుల విషయంలోగాని, సాంకేతిక సహకారం అందించే విషయంలోగాని ఆఖరికి కరోనా సమయంలో ముఖ్యమంత్రి ప్రకటించిన ఏపీ రిస్టార్ట్ పథకాన్ని విజయవంతం చేయడంలోగాని ప్రభుత్వ అధికారులు సఫలం కాలేదు. పరిశ్రమలశాఖ, మౌలిక సదుపాయాల కల్పన విభాగం, ఆర్థిక సహకారం అందించే రాష్ట్ర ఆర్థికశాఖ, వీరికి అనుబంధంగా ఉన్న బ్యాంకులు చిన్నతరహా పారిశ్రామిక వేత్తలకు సహకారం తగిన విధంగా అందించకపోగా నిరుత్సాహానికి గురి చేస్తున్నాయి. ఉచిత పథకాల గురించి కోటాను కోట్లు వెచ్చించి ప్రచారంచేస్తున్న ప్రభుత్వం పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించేందుకు, ఉత్పాదనద్వారా, ప్రభుత్వానికి ఆదాయం పెరిగేందుకు కావలసిన ప్రచారం నిర్వహించడం లేదు. పరిశ్రమలను స్థాపించవలసిందిగాను, స్వయం ఉపాధి పథకాల ద్వారా తాము పనిచేస్తూ మరికొందరికి అవకాశం కల్పించవలసిందిగా ఇందిరాగాంధీ, పి.వి.నరసింహారావులు ఎంతో ప్రచారం కల్పించారు. వాజ్‌పేయి పరిపాలన అనంతరం కేంద్రప్రభుత్వం కూడా చిన్నతరహా పరిశ్రమల విషయంలో శ్రద్ధను తగ్గించింది. మేక్ ఇన్ ఇండియా ద్వారా మోడీ ప్రభుత్వం చిన్నతరహా పారిశ్రామికవేత్తలకు ఊపిరిపోస్తుందని ఆశించిన వారికి నిరాశే మిగిలింది. బ్యాంకు అధికారులు అనేక కొత్తనిబంధనలను పాటిస్తున్నామంటూ పారిశ్రామిక వేత్తలకు అదనపు ఆర్థిక సహకారాన్ని నిరాకరిస్తున్నారు. పలుకుబడి కలిగిన వారికి మాత్రమే ఏపీఎస్ఎఫ్‌సీ ఆర్థికసహకారం అందిస్తోంది.

విశాఖ జిల్లాలో దాదాపుగా పదివేల చిన్నతరహా పరిశ్రమలు మూతబడిపోగా మరో పదివేలు మూసివేతకు సిద్ధంగా ఉన్నాయి. వీరందరినీ ఆర్థిక సమస్య పట్టిపీడిస్తోంది. ముడిసరుకుల ధరలు, రవాణా ఛార్జీలు, విద్యుత్ ఛార్జీలు, వడ్డీలభారం, కార్మికుల అధికవేతనాలు, జీఎస్టీ, చిన్నపరిశ్రమలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. ఈ పరిశ్రమల నుండి వెలువడే ఉత్పత్తులను వినియోగించేవారు వెంటవెంటనే చెల్లింపులు జరపకపోవడం వలన ఆర్థిక విషయాలలో వారు నరకం చూస్తున్నారు. ప్రభుత్వాలు చిన్నపరిశ్రమలను ప్రోత్సహించి తగినట్లుగా సహకారం అందించడంతోబాటు వివిధ వస్తువులను బెండరు అవసరం లేకుండా ఆయా పరిశ్రమల నుండి కొనుగోలు చేస్తుంటే చిన్నపరిశ్రమల వారికి ఊరట లభిస్తుంది. మనరాష్ట్రంలో కూడా ప్రభుత్వ శాఖలకు అవసరమయ్యే అనేక వస్తువులు ఇతర రాష్ట్రాల నుండి కొనుగోలు చేస్తున్నారు. ఇది కూడా బాధాకరమైన విషయం.

పారిశ్రామికవాడల్లో మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించాలి. ప్రభుత్వమే అనేక షెడ్లు నిర్మించి పరిశ్రమలకు కావల్సిన జాగాను స్వల్ప అద్దె ప్రాతిపదికన అందించాలి. పరిశ్రమలకు విద్యుత్ యూనిట్ కేవలం ఒక్క రూపాయికి మాత్రమే ఇవ్వాలి. ముడిసరుకు విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేయడంతో బాటు పారిశ్రామిక బ్యాంకులు ఏర్పాటు చేసి ఆర్థికంగా ఇబ్బందులు లేకుండా సహకరించాలి. సరళీకృతమైన నిబంధనలతో రుణాలు అందించాలి. ఇలా జరిగినదాను సుమారు 50 కోట్ల మంది చిన్నపరిశ్రమలరంగం ద్వారా ఉపాధి పొందగలుగుతారు. దేశ స్థూల ఉత్పత్తి పెరుగుతుంది. ఎగుమతులూ పెరుగుతాయి. విదేశీ మారకద్రవ్యమూ లభిస్తుంది. ముఖ్యంగా ప్రభుత్వ శాఖలు తమతమ చెల్లింపులను వెన్నెంటనే చేస్తూ పరిశ్రమలకు పూర్తిగా సహకరించాలి.

ఈస్ట్ కోస్ట్ రైల్వే

(1) టెండరు ప్రకటన నెం. WAT-RSO-TENDER-03-2023
పని పేరు మరియు ప్రదేశం: విశాఖపట్నంలో DYD, RYD, పూరీలో పాయింట్, సెంపాతలం నాట్పు (SCMM) మరియు స్క్రీనింగ్ వద్ద లోకో ఫ్లైంట్, మరియు గార్డులు లైను బాక్సులను రెండు వి ఇక్రో రెండు సంతతన్నాల కాలంపాటు హేండ్లింగ్ చేయుట.
టెండరు విలువ: ₹ 55,94,428/-, బయానా: ₹1,11,900/-.

(2) టెండరు ప్రకటన నెం. WAT-RSO-TENDER-04-2023
పని పేరు మరియు ప్రదేశం: రాయగడ రైల్వే స్టేషన్ వద్ద లోకో ఫ్లైట్, మరియు గార్డులు లైను బాక్సులను రెండు వి ఇక్రో రెండు సంతతన్నాల కాలంపాటు హేండ్లింగ్ చేయుట.
టెండరు విలువ: ₹ 7,59,200/-, బయానా: ₹ 15,200/-.

(3) టెండరు ప్రకటన నెం. WAT-RSO-TENDER-05-2023
పని పేరు మరియు ప్రదేశం: కేకీరూడు స్టేషన్ వద్ద రెండు సంతత్సాల కాలంపాటు రెండు వి ఇక్రో కాలలమిన ప్రకారం జర్రింపుడు మరియు ఆరవ (ప్రాథమికం) నిధి ఇయర్ RDSO స్పెసిఫికేషన్ నెం. "AAR M-916-51" చేత డ్రోకిలింపబడిన 10 కి.గ్రా బాటిల్ ఫ్లూట్ సంతతన్నాల ప్రకటన చేయుట మరియు జర్జీల్ & డీజిల్ లోకో మాటర్ సీంధర్స్ నందు నింపుట నిర్వర్తించాలి.
టెండరు విలువ: ₹ 15,67,831.68, బయానా: ₹ 31,400/-.

టెండరు ఫీజు ఖరీదు: (క్ర.సం. 1 కొరకు) ₹ 5,900/-, (క్ర.సం. 2 & 3 కొరకు) ₹ 2,360/-, పని ప్రారంభ చేయు కాలం: (అన్ని టెండర్లకు) రెండు సంతత్సరములు
టెండరు ముగింపు వేళ: మరియు సమయం: (క్ర.సం. 1 కొరకు) 08.06.2023న 1600 గంటలు మీ (క్ర.సం. 2 & 3 కొరకు) 07.06.2023న 1600 గంటలు.
పూర్తి వివరములు & టెండరు డాక్యుమెంట్లు లభించు వెబ్‌సైట్: http://www.ireps.gov.in
సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ (OP), విశాఖపట్నం
PR-197/D/23-24

చరకాంలో అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి అమర్నాథ్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): కసింకోట మండలం చరకాం గ్రామంలో పలు అభివృద్ధి పనులను రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ బుధవారం ప్రారంభించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంత్రి అమర్నాథ్ బుధవారం చరకాం గ్రామంలో పర్యటించారు. గడపగడపకు వెళ్లి ప్రభుత్వ మంజూరు చేసిన సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందజేశారు. గ్రామంలో 20 లక్షల రూపాయలతో నిర్మించిన అంతర్గత సిమెంట్ రోడ్డును మంత్రి ప్రారంభించారు. అలాగే దుబ లక్షల రూపాయలతో అభివృద్ధి చేసిన పంచాయతీ భవనాన్ని కూడా ఆయన ప్రారంభించారు. గ్రామాల్లో పర్యటించినప్పుడు స్థానికులు మంత్రి దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను విన్న ఆయన వీలైనంత త్వరగా అయా సమస్యలను పరిష్కరించాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్థానిక సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని, దీనివలన అనకాపల్లి నియోజకవర్గంలో అనేక ప్రాంతాల్లో నుదీర్ఘ సమస్యలు పరిష్కారమయ్యాయి అని చెప్పారు. నియోజకవర్గంలో గతంలో ఎన్నడు లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కూడా పూర్తిస్థాయి సహకారాన్ని ఈ నియోజకవర్గానికి అందిస్తున్నారని అమర్నాథ్ చెప్పారు. సంక్షేమము ,అభివృద్ధిని సమాంతాల్లో ముందుకు తీసుకు వెళ్తున్నారు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాని ప్రజలు మరింతగా సహకరించాలని వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని తిరిగి అధికారులను తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల వాలంటీర్లకు ప్రకటించిన సేవా రత్న, సేవా వజ్ర అవార్డులు అందుకున్న వారిని మంత్రి ఘనంగా సన్మానించారు. అలాగే సేవా మిత్రులను కూడా అమర్నాథ్ సన్మానించారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలిచిన వాలంటీర్లు మరింత సేవాభావంతో చురుకైన పాత్ర పోషించి ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల చెంతకు తీసుకువెళ్లాలని తద్వారా ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని అమర్నాథ్ విజ్ఞప్తి చేశారు.

ప్రొఫెసర్ అల్లం అప్పారావుకు మంత్రి నివాళి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జేఎన్టీయూ మాజీ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ అల్లం అప్పారావు పార్థివ దేహానికి రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ నివాళు లర్పించారు. నాలుగు రోజుల కిందట అమెరికాలో అప్పారావు మరణించిన సంగతి తెలిసిందే. ఆయన మృతదేహాన్ని గురువారం లాసన్స్ బే కాలనీ లోని ఆయన స్వగృహానికి తీసుకువచ్చారు. మంత్రి అమర్నాథ్ అప్పారావు గృహానికి వెళ్లి ఆయన పార్థివదేహం వద్ద పుష్పగుచ్చం ఉంచి నివాళు లర్పించారు. ఆ తర్వాత అప్పారావు కుటుంబ సభ్యులను మంత్రి అమర్నాథ్ ఓదార్చారు.

అనంతరం అమర్నాథ్ మీడియాతో మాట్లాడుతూ విద్యావరంగా విశాఖకు మంచి గుర్తింపు తీసుకువచ్చిన అల్లం అప్పారావు మరణ వార్త విశాఖ ప్రజలను దిగ్భ్రాంతికి గురిచేసిందని అన్నారు. ఆంధ్ర యూనివర్సిటీలో లెక్చరర్ గా కానీ, రీడర్ గా కానీ పనిచేయకుండానే నేరుగా ప్రొఫెసర్ అయిన ఏకైక వ్యక్తి అల్లం అప్పారావు అని కొనియాడారు. కాకినాడ జేఎన్టీయూ ప్ర ప్రథమ వైస్ ఛాన్సలర్ గా పనిచేసి ఇంజనీరింగ్ విద్యలో అనేక కీలక మార్పులు తీసుకొచ్చారని చెప్పారు. అల్లం అప్పారావు వేలాదిమంది విద్యార్థులతో పీహెచ్డీలు చేయించి వారికి డాక్టరేట్లు వచ్చినట్టుగా చేసి, ఆయన కూడా డాక్టరేట్ సాధించారని అమర్నాథ్ తెలిపారు. అప్పారావు ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని అమర్నాథ్ కోరుకున్నారు.

29న ఎన్ఆర్ఈజీఎస్ కూలీల ధర్నా



నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కారానికి ఈ నెల 29వ తేదీన అనకాపల్లి కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ ఈరోజు మండలంలో పలు గ్రామాల్లో ఉపాధి కూలీలతో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామాలలో జరిగిన కూలీల సమావేశంలో ఎం.అప్పలరాజు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని నిర్వీర్యం చేసే విధంగా చట్టంలో ఉన్న సదుపాయాలు తగ్గించేసి ఇష్టానుసారం వ్యవహరిస్తున్నది దీన్ని కూలీలందరూ వ్యతిరేకించాలని, ఉపాధి హామీ పథకానికి బడ్జెట్లో రెండు లక్షల కోట్లు నిధులు పెంచాలని, సంవత్సరానికి 200 రోజులు పని, రోజు వేతనం 600 రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. గతంలో మాదిరిగా 30% వేసవి అలవెన్స్, మంచి నీరు,పాకా, గుణపలంకు,తట్టలకు డబ్బులు, నీడకు టెంట్లు, మెడికల్ కిట్లు, మజ్జిగ పంపిణీ చేయాలని పాత పద్ధతిలో పనులు నిర్వహించాలని పే స్లిప్ లు ఇచ్చి ప్రతివారం పేమెంట్లు చేయాలని తదితర డిమాండ్లతో జరిగే చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఉపాధి కూలీలు కు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిటు జిల్లా కమిటీ నడుంలు ఎం.నానాజి ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

87వ వార్డ్ లో సమ్మర్ కోచింగ్ క్యాంప్ ప్రారంభం

గాజువాక, (విశాఖ సమాచారమ్): గ్రేటర్ విశాఖ మునిసిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 87 వ వార్డులో సమ్మర్ కోచింగ్ క్యాంపును రాష్ట్ర కార్యదర్శి వార్డ్ కార్పొరేటర్ బొండా జగన్నాధం (జగన్) ప్రారంభించారు. కణితి హైస్కూల్ లో త్రోబాల్ మరియు చేటిల్ కోచింగ్ శిక్షణను అందిస్తారని, దీనిని వార్డ్ లోని క్రీడల పై ఆసక్తి వున్న బాల బాలికలు ఉపయోగించుకోవాలని జగన్ కోరారు. ఈ కోచింగ్ లో క్రీడాకారులకు అల్పాహారం(బ్రెడ్) కూడా ప్రతిరోజు అందిస్తారని అని అన్నారు. ఈరోజు క్రీడాకారులకు బ్రెడ్ లో భాగంగా ఒక గుడ్డు బిస్కెట్ ప్యాకెట్ మరియు ఫ్రూటీ కార్పొరేటర్ గారి చేతుల మీదుగా అందించడం జరిగింది ఈ కార్యక్రమం లో టిడిపి వార్డ్ అధ్యక్షులు రాజన్ రాజు, జిల్లాకార్యదర్శి కళ్లేపల్లి శ్రీనివాసవర్మ, రమణమూర్తి, పాతల కృష్ణ, కడుపుట్ల శ్రీను, గణేష్ జిఏఎంసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సచివాలయం ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జగనన్న మీ మానస పుత్రిక అయిన గ్రామ, వార్డు సచివాలయాల్లో పని చేస్తున్న శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంట్ సెక్రటరీ లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడానికి చొరవ చూపాలని లేని పక్షంలో ఎంటియుసి వారి పక్షాన నిలబడి పోరాటం చేస్తుందని ఎంటియుసి రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ హెచ్చరించారు. గురువారం స్థానిక ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో అనకాపల్లి జిల్లా కో. కన్వీనర్ కొన లక్ష్మణ తో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కమీషనర్ దగ్గర నుంచి సానిటరీ ఇన్స్పెక్టర్ లు వరకు గ్రామ, వార్డు సచివాలయం ఉద్యోగుల పై జరుగుతున్న వేధింపులు ఆపకపోతే తీవ్రమైన పరిణామాలు తప్పవని ద్వజమెత్తారు. . . జగనన్న మానసపుత్రిక యొక్క ఉద్దేశ్యంను నిర్వర్యం చేస్తున్నారని ద్వజమెత్తారు. ఉద్యోగుల్లో ఉన్న మహిళలు, గర్భిణులు అని కూడా చూడకుండా సమయపాలన అమలు చేయకుండా సస్పెండ్ ల పేరుతో హింసిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాజకీయ నిర్ణయం అయినటువంటి చెత్త సేకరణ పన్ను పై ప్రజలు వ్యతిరేకంగా ఉన్న తరుణంలో ప్రజలు పన్ను కట్టకపోతే సెక్రటరీలను జీతంలో నుండి కట్టాలని వేధించడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. వీళ్ళ జాబ్ చార్ట్ ను అమలు చేయకుండా వేధిస్తున్న అధికారుల పై చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ని కోరుతున్నామన్నారు. అలాగే వీళ్లకు బెక్కిలల్ సర్వీసెస్ అయిన జనన - మరణ ధ్రువీకరణ పత్రాల జారీ, నో అబ్జెక్షన్ సర్టిఫికెట్, మ్యారేజ్ సర్టిఫికెట్, ఎన్విరాన్మెంట్ విధులు అయినా ఫ్లాస్టిక్ నియంత్రణ, ఫుడ్ సేఫ్టీ చెకింగ్ విధులు వీరికి వెంటనే ఇచ్చి వారి ఆత్మ గౌరవంను కాపాడాలని కోరారు. వార్డు శానిటేషన్ , ఎన్విరాన్మెంట్ సెక్రటరీలు జి. ఓ నెంబర్ 650 ప్రకారం సచివాలయం ఉద్యోగులు ఉదయం 10 నుండి సాయంత్రం 5 వరకు మాత్రమే సమయపాలన అనే జీవో ని అమలు చేయాలని. జూన్ 1 నుండి సచివాలయం సమయపాలన పాటిస్తారని కమీషనర్ లు సస్పెండ్ చేస్తామని వేధింపులకి పాల్పడినా, వారిని సస్పెండ్ చేసినా కమిషనర్ ల పై న్యాయపోరాటానికి సిద్ధం అవుతామని హెచ్చరించారు. సి.డి.ఎమ్.ఏ ఇచ్చిన సెలవుల ఉత్తర్వులు అన్ని మున్సిపాలిటీలలో తూచాతప్పకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు. బెక్కిలల్ సర్వీసెస్ అయిన జనన-మరణ ధ్రువీకరణ పత్రాల జారీ, ఎన్. ఓ. సి సర్టిఫికెట్ జారీ అధికారం, మ్యారేజ్ సర్టిఫికెట్, ట్రేడ్ లైసెన్స్ జారీ అధికారం వీరికి అప్పగించాలని డిమాండ్ చేశారు. మహిళా సెక్రటరీ ల పై వేధింపులు ఆపాలని వేధించినా ఇప్పటి వరకు ఇచ్చిన సస్పెండ్ ఉత్తర్వులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. చెత్త పన్ను విషయంలో వేధింపులు ఆపి చెత్త పన్ను నుండి విముక్తి కలిగించాలని కోరారు. సానిటరీ ఇన్స్పెక్టర్ లను రిపోర్టింగ్ ఆఫీసర్లు గా తొలగించి ఆ బాధ్యతలు ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ లేదా కమిషనర్ లను రిపోర్టింగ్ ఆఫీసర్ గా పెట్టాలని సూచించారు. ఈ సమస్యలు పరిష్కారం చేయకపోతే ఆంధ్రప్రదేశ్ శానిటరీ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీస్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు గుజ్జల ఈశ్వరయ్య నేతృత్వంలో సచివాలయ ఉద్యోగులందరినీ ఐక్యం చేసి భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని పడాల రమణ హెచ్చరించారు.

పీఐవేల జడ్ఎస్ఈవిలను విక్రయించిన ఎంజి మోటార్స్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఎంజి మోటార్ ఇండియా ఈరోజు తన ప్రపంచవ్యాప్తంగా విజయవంతమైన జడ్ ఎస్ ఇవి భారతదేశంలో 10,000 ప్రత్యేక మార్కును అధిగమించిందని ప్రకటించింది. ప్రారంభించినప్పటి నుండి-ఎంజడ్ఎస్ఈవి భారతదేశపు మొట్టమొదటి స్వచ్ఛమైన-ఎలక్ట్రిక్ ఇంటర్నెట్ ఎస్యువి భారతదేశంలోని ఈవి ఔత్సాహికులలో ప్రముఖ గ్రీన్-స్టేట్‌గా మారింది. సరికొత్త జడ్ ఎస్ ఈవి 25 ఎవై 2023వరుసగా 23,38,000 మరియు 27,29,800 ధరలతో 2 వేరియంట్‌లలో (ఎక్సైట్ & ఎక్స్‌క్లూజివ్) అందుబాటులో ఉంది.

జడ్ ఎస్ఈవి 6 ఛార్జింగ్ ఎంపికలతో వస్తుందిదిసి సూపర్-ఫాస్ట్ ఛార్జర్‌లు, ఎసి ఫాస్ట్ ఛార్జర్‌లు, ఎంజి డీలర్‌షిప్‌లలో ఎసి ఫాస్ట్ ఛార్జర్, జడ్ ఎస్ ఈవితో పోర్టబుల్ ఛార్జర్, 24X7 ఆర్ ఎఎస్ - మొబైల్ ఛార్జింగ్ సపోర్ట్ కోసం,ఎంజి ఛార్జ్ ఇనిషియేటివ్,ఇండియా ద్వారా మొట్టమొదటి చొరవ,ఈవి ఛార్జింగ్ మౌలికసదుపాయాలను బలోపేతం చేయడానికి భారతదేశం అంతటా కమ్యూనిటీ :ఎఎస్ ఐఎల్ డిమెరుగైన సేఫ్టీ ఇంటెగ్రిటీ లెవెల్, ఐపి69ధృవపాపా: బెటర్ డస్ట్ & వాటర్ రెసిస్టెన్స్ రేటింగ్ & యుఎల్2580: సేఫ్టీ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌కు అనుగుణంగా ఉండే అతిపెద్ద ఇన్-సెగ్మెంట్ 50.అధునాతన బెక్కాలజీ బ్యాటరీతో వస్తుంది. ఇది 176ఎస్ యొక్క అత్యుత్తమ పవర్‌ను అందించే కొత్త శక్తివంతమైన మోటార్‌తో అమర్చబడింది.

భూ హక్కు పనులపై కలెక్టర్ సమీక్ష

కాకినాడ, (విశాఖ సమాచారమ్): జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకం కింద చేపట్టిన సమగ్ర భూ సర్వేను గ్రామాల వారీగా లక్ష్యాలను నిర్దేశించి రీ సర్వే పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టరు డా. కృతికాశుక్లా అధికారులను ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం అమరావతి నుంచి రాష్ట్ర భూ పరిపాలన శాఖ కమిషనర్ జి.సాయి ప్రసాద్..అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు కాకినాడ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టరు డా. కృతికా శుక్లా.. జాయింట్ కలెక్టరు ఎస్.ఇలక్కియ, రెవెన్యూ సర్వే అధికారులతో కలిసి హాజరయ్యారు. జిల్లాలో రీసర్వే పనుల పురోగతి, భూ హక్కు పత్రాల పంపిణీ, సరిహద్దు రాళ్ళు ప్రక్రియ వంటి అంశాలపై రాష్ట్ర భూ పరిపాలన కమిషనర్ సాయిప్రసాద్.. కలెక్టర్లతో చర్చించారు. అనంతరం జిల్లా కలెక్టరు కృతికా శుక్లా మాట్లాడుతూ సుమారుగా 100 ఏళ్ల తర్వాత రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర భూ సర్వే నిర్వహిస్తుందన్నారు. ఎన్నో ఏళ్ళుగా అపరిష్కృతంగా ఉన్న అనేక భూ వివాదాలు రీ సర్వే ద్వారా పరిష్కృతం అవుతున్నాయన్నారు. క్షేత్రస్థాయిలో రెవెన్యూ, సర్వే అధికారులు సమన్వయంతో పనిచేసి సర్వే పూర్తయిన చోట భూహక్కుపత్రాల పంపిణీ పూర్తి చేయాలన్నారు. గ్రామాల వారీగా లక్ష్యం నిర్దేశించి సర్వే పనులు సకాలంలో పూర్తి చేసే విధంగా కృషి చేయాలని కలెక్టరు కృతికాశుక్లా ఈ సందర్భంగా తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో ఇంచార్జ్ డీఆర్వో, బిసీ కార్పొరేషన్ ఈడి ఎన్.వీ.ఎన్.నుబ్బలక్ష్మి, ఏడి సర్వే బీ.లక్ష్మీనారాయణ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రిఫ్రిజిరేటర్‌లో ఉంచకూడని వస్తువులు

చాలామంది ఆహారపదార్థాలను నిల్వ చేయడానికి రిఫ్రిజిరేటర్ లను ఉపయోగిస్తారు. రిఫ్రిజిరేటర్ లలో నిత్యం మనం ఉపయోగించే అనేక కూరగాయలను, ఆకుకూరలను, పండ్లను, ఆహార పదార్థాలను పెడుతూ ఉంటారు. అయితే చాలా ఆహార పదార్థాలు ఫ్రిజ్లో పెడితే వాటిల్లో ఉండే యాంటి ఆక్సిడెంట్లు, బయో యాక్టివ్ లక్షణాలు పోతాయని, వాటిని తినడం వల్ల ఎటువంటి ప్రయోజనం ఉండదని చెబుతున్నారు.

ముఖ్యంగా రిఫ్రిజిరేటర్ లలో కీరదోసకాయను పెట్టకూడదని చెబుతున్నారు. కీరదోసకాయలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. అది ఎప్పుడైతే మనం రిఫ్రిజిరేటర్లో పెడతామో దానిలో ఉన్న నీటి శాతం తగ్గిపోయి చేదుగా మారుతుంది. అంతేకాదు గుమ్మడికాయ, సొరకాయ వంటి కూరగాయలలో కూడా నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. వాటిని రిఫ్రిజిరేటర్ లో పెట్టడం వల్ల వాటిలో ఉండే నీటి శాతం తగ్గిపోతుంది.

సాధారణ ఉష్ణోగ్రత వద్ద తింటే మాత్రమే ఇవి మంచి ఫలితాన్ని ఇస్తాయి. ఇక చాలామంది రిఫ్రిజిరేటర్ లలో ఉల్లిగడ్డలు, వెల్లి గడ్డలు కూడా పెడుతూ ఉంటారు. కానీ రిఫ్రిజిరేటర్ లో ఉల్లిగడ్డలను పెట్టడం వల్ల అవి తేమను గ్రహించి మొలకెత్తే అవకాశం ఉంటుంది. కాబట్టి ఉల్లిగడ్డలను పెట్టడం మంచిది కాదు. వెల్లుల్లిని ఫ్రిజ్లో పెట్టడం వల్ల రుచి తగ్గిపోతుంది. అంతేకాదు వెల్లుల్లి కూడా మొలకెత్తే ప్రమాదం ఉంటుంది.

వెల్లుల్లి కుళ్ళిపోయే అవకాశం కూడా ఎక్కువగా ఉంటుంది. కాబట్టి గది ఉష్ణోగ్రత వద్ద, బహిరంగ ప్రదేశాలలో వీటిని ఉంచాలి. పొరపాటున కూడా రిఫ్రిజిరేటర్ లో పెట్టకూడదు. చాలామంది బంగాళదుంపలను ఫ్రిజ్ లో పెడుతూ ఉంటారు. ఇలా చేస్తే బంగాళదుంపలకు మొలకలు వచ్చే అవకాశం ఉంటుంది. అలాంటి బంగాళాదుంపలను తినడం ఆరోగ్యానికి హాని చేస్తుంది.

అందుకే బంగాళదుంపలను ఫ్రిజ్లో పెట్టడం ఏ మాత్రం మంచిది కాదు. బంగాళదుంపలను కూడా బయట బహిరంగ ప్రదేశాలలో గాలి వచ్చే దగ్గరే ఉంచాలి. ఇక పండ్లలో అరటిపండ్లను కూడా కొంతమంది ఫ్రిజ్ లో పెడుతూ ఉంటారు. అది కూడా మంచిది కాదు. పండ్లలో ముఖ్యంగా అరటిపండును బయటే ఉంచి తినాలి.ఈ ముఖ్యమైన విషయాలను గుర్తించి వీటిని ఫ్రిజ్లో పెట్టకుండా ఉండటమే మంచిది.

బలమైన, పొడవైన జుట్టు కావాలా? రోజ్‌మేరీ ఇలా వాడండి

జుట్టు అందంగా ఉండాలని ఎవరికి మాత్రం ఉండదు. పొడవైన, లావైన, బలమైన జుట్టు కావాలని ప్రతి ఒక్క అమ్మాయి కోరుకుంటుంది. జుట్టు రాలకుండా ఉండటానికి రకరకాల ప్రయత్నాలు చేస్తారు. షాంపూలు, హెయిర్ ఆయిల్స్, కండిషనర్స్, సీరమ్, హెయిర్ మాస్కులు ఇలా చాలా రకాల ప్రయత్నాలు చేస్తుంటారు. వీటి వల్ల కొంతలో కొంత ప్రయోజనాలు ఉన్నప్పటికీ వాటి ఖరీదు చాలా ఎక్కువ.

మీకు బలమైన, పొడవైన జుట్టు కావాలంటే తక్కువ ఖర్చులో లభించే రోజ్‌మేరీ వాడండి. రోజ్‌మేరీతో అద్భుతమైన ప్రయోజనాలు ఉన్నాయి.

1. జుట్టుకు షైన్ ఇస్తుంది: రోజ్మేరీలో మెరుపును పెంచే గుణాలు ఉంటాయి. ఇది సహజసిద్ధంగా జుట్టుకు షైన్ ను అందిస్తుంది. జుట్టు క్యూటికల్స్ ను సున్నితంగా మార్చడంలో సహాయపడుతుంది. స్మూత్ క్యూటికల్స్ జుట్టును మెరిసేలా చేయడంతో పాటు ఆరోగ్యంగా ఉంచుతాయి.

2. హెయిర్ స్ట్రాండ్స్‌ను బలపరుస్తుంది: రోజ్మేరీలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి తలపై రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. దీని వల్ల బలమైన, ఆరోగ్యకరమైన తంతువులకు సహాయపడతాయి. కార్సోసిక్ యాసిడ్, రోజ్మరినిక్ యాసిడ్, కార్సోల్ వంటివి రోజ్మేరీలో ఉంటాయి. ఇవి జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.

3. స్కాల్ప్ ఆరోగ్యాన్ని కాపాడుతుంది: రోజ్మేరీలో ఉండే యాంటీ ఫంగల్ గుణాలు స్కాల్ప్ ఆరోగ్యాన్ని కాపాడతాయి. అలాగే తలపై చర్మాన్ని బలపరిచి జుట్టు కుదుళ్లను బలంగా ఉంచేందుకు సహాయపడతాయి. పొడి, దురద లాంటి సమస్యలు తలెత్తవు. చుండ్రును నివారిస్తుంది. స్కాల్ప్ సోరియాసిస్ వంటి దీర్ఘకాలిక సమస్యలను అడ్డుకుంటుంది.

4. జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది: రోజ్మేరీ మానె జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. రోజ్మేరీలోని యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు నెత్తిపై రక్తప్రసరణను కూడా మెరుగుపరుస్తాయి.

5. స్కాల్ప్‌ను శక్తివంతం చేస్తుంది: జుట్టు దృఢంగా, రాలకుండా ఉండటానికి స్కాల్ప్ ఆరోగ్యం చాలా కీలకం. రోజ్మేరీ అయిల్ ను పెట్టుకోవడం వల్ల ఇందులోని పోషకాలు స్కాల్ప్ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. జుట్టు కుదుళ్లను దృఢంగా మారుస్తాయి. దీని వల్ల జుట్టు రాలడం సమస్య తలెత్తదు. జుట్టు లావుగా, పొడుగు మారుతుంది.

శరీర బరువు తగ్గడానికి వెల్లుల్లి రసం

ఒక్కొక్కరు ఒక్కో విధంగా బరువు తగ్గడంలో సహాయపడతారు. వాటిలో ఒకటి వెల్లుల్లి. ఈ వెల్లుల్లి ఆహారానికి మంచి వాసన మరియు రుచిని ఇస్తుంది మరియు శరీరానికి వివిధ ప్రయోజనాలను అందిస్తుంది.

రోగనిరోధక శక్తిని మెరుగుపరచడం, శరీరంలో రక్త ప్రవాహాన్ని క్రమబద్ధీకరించడం, రక్తపోటును తగ్గించడం, రక్త నాళాలలో మంటను తగ్గించడం మరియు రక్తం కల్పించడం మరియు గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడం వంటివి ఇందులో ఉన్నాయి. అంతే కాకుండా వెల్లుల్లి బరువు తగ్గడానికి సహాయపడుతుంది.

బరువు తగ్గాలనుకునే వారు వెల్లుల్లిని సరైన పద్ధతిలో తీసుకుంటే.. శరీరంలో పేరుకు పోయిన కొవ్వులను కరిగించి, తక్కువ సమయంలోనే కురుకుపోవచ్చు. బరువు తగ్గడానికి వెల్లుల్లి రెబ్బలను రకరకాలుగా తీసుకోవచ్చు. ముఖ్యంగా దీనితో డ్రింక్ తయారు చేసి తాగితే ఇంకా మంచి ఫలితాలు వస్తాయి.

బరువు తగ్గడానికి వెల్లుల్లి ఎలా సహాయపడుతుంది? వెల్లుల్లి చాలా కాలం పాటు ఆకలిని అరికడుతుంది మరియు ఇది జీర్ణ ప్రక్రియను మెరుగ్గా చేస్తుంది. ఒకరికి జీర్ణక్రియ సమస్య ఉంటే, ఆహారం శరీరంలోకి చేరి బరువు పెరగడానికి కారణమవుతుంది. కానీ వెల్లుల్లిలోని పదార్థాలు ట్రైగ్లిజరైడ్స్‌తో పోరాడి కేలరీలను బర్న్ చేస్తాయి.

ఒక అధ్యయనంలో కూడా, వెల్లుల్లిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కడుపు మరియు పిరుదుల ప్రాంతంలోని కొవ్వును కరిగించి బరువు తగ్గడంలో సహాయపడుతుందని తేలింది.

వెల్లుల్లిలో విటమిన్ బి6, విటమిన్ సి, ఫైబర్, మాంగనీస్, కాల్షియం మొదలైనవి పుష్కలంగా ఉన్నాయి, ఇవి బరువు తగ్గడంలో ముఖ్యపాత్ర పోషిస్తాయి. ప్రధానంగా వెల్లుల్లి జీవక్రియను పెంచడానికి సహాయపడుతుంది. వెల్లుల్లిలోని అల్లిసిన్ అనే పదార్థం చెడు కొలెస్ట్రాలను తగ్గించడంలో సహాయపడుతుంది.

ఖాళీ కడుపుతో వెల్లుల్లి తినవచ్చా? తినకూడదా వెల్లుల్లి రెబ్బలు ఖాళీ కడుపుతో తినకూడదని ఎటువంటి ఆధారాలు లేవు. కాబట్టి మీరు ఎప్పుడైనా తినవచ్చు. ఉదయం నిద్ర లేచగానే ఖాళీ కడుపుతో 2 వెల్లుల్లి రెబ్బలు తింటే శరీరానికి ఎలాంటి హాని జరగదు.

మార్గం ద్వారా, వెల్లుల్లి రెబ్బలు ఎల్లప్పుడూ ఒలిచిన తినాలి. లేకపోతే, అది గాలిలో దాని ఉనికిని కోల్పోతుంది.

వెల్లుల్లి పానీయం చేయడానికి కావలసిన పదార్థాలు: వెల్లుల్లి - 3 రెబ్బలు, అల్లం - 1 పెద్ద ముక్క, వేడినీరు - 1 టంబ్లర్, నిమ్మకాయ - సగం.

రెసిపీ తయారుచేయు విధానం: ముందుగా వెల్లుల్లి, అల్లం తొక్కను తీసేయాలి. తర్వాత వెల్లుల్లి, అల్లం మెత్తగా రుబ్బుకోవాలి. తర్వాత ఒక టంబ్లర్ బాగా మరిగించిన నీళ్లను తీసుకుని అందులో తురిమిన అల్లం, వెల్లుల్లి కలపాలి. తర్వాత అందులో నిమ్మరసం పిండుకుని మూతపెట్టి 10 నిమిషాలు పక్కన పెట్టుకోవాలి. దీన్ని వడగట్టిన తర్వాత గార్లిక్ డ్రింక్ రెడీ.

ఎప్పుడు త్రాగాలి? మీరు బెల్లీ ఫ్యాట్‌ని త్వరగా కోల్పోవాలనుకుంటే, ఉదయం నిద్రలేచిన తర్వాత మరియు అల్పాహారం తీసుకునే ముందు ఈ గార్లిక్ డ్రింక్ తాగండి. అలాగే, రాత్రి భోజనానికి ముందు ఒక గ్లాసు త్రాగాలి. ఇలా ఒక వారం పాటు నిరంతరాయంగా తాగితే మీ శరీర బరువు, పొట్టలో మంచి మార్పు కనిపిస్తుంది.

సరైన ఆహారంతోనే కిడ్నీలకు ఆరోగ్యం

మనిషి శరీరంలో గుండె, కిడ్నీలు, లివర్ మూడింటికీ విశేష ప్రాధాన్యత, మహత్యమున్నాయి. వీటిలో ఏది విఫలమైనా ఇతర అంగాలపై ప్రభావం పడి ప్రాణాంతకం కాగలదు. అన్నింటికంటే ఎక్కువ కిడ్నీలు. మనిషిని ఆరోగ్యంగా ఉంచేవి కిడ్నీలే. కిడ్నీ వ్యాధి సమస్య ఉంటే డైట్‌లో కొన్ని మార్పులు చేసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

మనిషి ఆరోగ్యం అనేది వివిధ అంగాల పనితీరుపై ఆధారపడి ఉంటుంది. ముఖ్యంగా కిడ్నీలు కీలక భూమిక పోషిస్తాయి. శరీరంలో రక్తాన్ని శుద్ధి చేయడంతో పాటు డీటాక్స్ చేయడంలో కిడ్నీల పాత్ర కీలకం. కిడ్నీలు పూర్తిగా పనిచేయడం మానేస్తే జీవితం నరకప్రాయమౌతుంది. అందుకే కిడ్నీ సమస్యలుండే వ్యక్తి డైట్ సరిగ్గా ఉండాలి. తద్వారా కిడ్నీల పనితీరు మెరుగుపడవచ్చు. మీరు కూడా కిడ్నీ వ్యాధి సమస్యలతో బాధపడుతుంటే డైట్‌లో కొన్ని పదార్థాలు తప్పకుండా చేర్చాలి ఉంటుంది. కిడ్నీ వ్యాధులుంటే ఎలాంటి ఆహారం తీసుకోవాలో తెలుసుకుందాం..

కిడ్నీ వ్యాధిగ్రస్తులు సాధ్యమైనంతవరకూ తేలికైన ఆహారం తీసుకోవాలి. మద్యానికి పూర్తిగా దూరంగా ఉండాలి. మాంసాహారం పూర్తిగా మానేయాలి. మసాలా పదార్థాలు, జంక్ ఫుడ్, ఆయిల్ ఫుడ్ ఆరోగ్యానికి మంచిది కాదు. ముఖ్యంగా కిడ్నీలపై దుష్ప్రభావం చూపిస్తాయి. రోజూ రాత్రి వేళ పండ్లు తింటే మంచిది. ఎప్పటికప్పుడు లభించే సీజనల్ ఫ్రూట్స్ తీసుకుంటే బాడీ డీటాక్స్ అవుతుంటుంది. తేలిగ్గా జీర్ణమయ్యే ఆహారం తీసుకుంటే కిడ్నీలపై ఒత్తిడి పడదు.

రోజూ కనీసం 3 లీటర్ల నీళ్లు తప్పనిసరిగా తాగాలి. నీళ్లు ఎక్కువగా తాగడం ద్వారా కిడ్నీల పనితీరు మెరుగుపర్చుకోవచ్చు. స్వీట్స్‌కు దూరంగా ఉండాలి. కార్బొహైడ్రేట్స్ ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలు తినకూడదు. ఫైబర్ ఎక్కువగా ఉండి, ప్రోటీన్లు ఎక్కువగా ఉండే ఆహారం డైట్‌లో ఉండేట్టు చూసుకోవాలి. పండ్లు, ఆకు కూరలు, కూరగాయలు ఇందుకు సరైన ప్రత్యామ్నాయం. కొవ్వు లేని పదార్థాలను డైట్‌లో భాగంగా చేసుకోవాలి. ఇలా డైట్ పరంగా అన్ని జాగ్రత్తలు తీసుకుంటే కిడ్నీలు ఆరోగ్యంగా ఉండి పనితీరు మెరుగుపడుతుంది.

శరీరం ఎప్పటికప్పుడు డీటాక్స్ చేసేందుకు నిమ్మరసం, కీరా, దోసకాయ వంటివి తరచూ తీసుకోవాలి. శరీరం డీటాక్స్ అయ్యే కొద్దీ కిడ్నీల పనితీరు మెరుగుపడుతుంటుంది. కిడ్నీల ఆరోగ్యం కోసం డ్రై ఫ్రూట్స్ మంచి పరిష్కారం.

మధుమేహానికి గృహ చిట్కాలు

మధుమేహం అధునిక లైఫ్‌స్టైల్ వ్యాధుల్లో అత్యంత ప్రమాదకరమైంది. నియంత్రణ ఎంత సులభమో నిర్లక్ష్యం వహిస్తే ఇతర అంగాలపై ప్రభావం చూపించి ప్రాణాంతకం కాగలదు. అందుకే ఎప్పటికప్పుడు బ్లడ్ షుగర్ లెవెల్స్ చెక్ పరీక్షిస్తుండాలి. కొన్ని చిట్కాలు పాటిస్తే అసలు డయాబెటిస్ వ్యాధికి మందులు కూడా అవసరం లేదంటారు కొందరు వైద్యులు.

మధుమేహం నియంత్రణ పూర్తిగా మన చేతుల్లోనే ఉంది. తీసుకునే ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం. ఏది మంచిది ఏది తినకూడదనే వివరాలు తెలుసుకోవాలి. అవసరమైతే డైట్ ఛార్ట్ సిద్ధం చేసుకోవాలి. ఈ ఛార్ట్ ఆధారంగా ఆహారం తీసుకోవాలి. ముఖ్యంగా గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉన్న పదార్థాలు తీసుకుంటే మంచిది.

మధుమేహం నియంత్రణలో ముందుగా చేయాల్సింది వైట్ రైస్ దాదాపు మానేయాలి. వైట్ రైస్ స్థానంలో బ్రౌన్ రైస్ వాడితే మంచి ఫలితాలుంటాయి. బ్రౌన్ రైస్ అనేది కేవలం బరువు తగ్గేందుకే కాకుండా.. డయాబెటిస్, అధిక రక్తపోటు, గుండె సంబంధిత సమస్యల వారికి చాలా ప్రయోజనకరం. మసాలా పదార్థాలు, ఆయిల్ పదార్థాలు, ఫ్రైడ్ పదార్థాలు, జంక్ ఫుడ్స్, ఫాస్ట్ ఫుడ్స్ దూరం చేయాలి. పండ్ల విషయంలో మామిడి, సపోటా, అరటి, పనస, సీతాఫలం తినకూడదు. సిట్రస్ ఫ్రూట్స్ ఎంత ఎక్కువగా తింటే అంత మంచిది. జామ మధుమేహం వ్యాధిగ్రస్తులు చాలా మంచిది. దీనికోసం రాత్రి పూట మెంతుల్ని నానబెట్టి ఉదయం పరగడుపున ఆ మెంతుల్ని క్రష్ చేసి నీళ్లతో సహా తీసుకోవాలి. ఇలా చేయడం వల్ల బ్లడ్ షుగర్ లెవెల్ నియంత్రణలో ఉంటుంది. మరో చిట్కా కలోంజి విత్తనాలు లేదా ఆయిల్. రోజూ ఉదయం పరగడుపున గోరువెచ్చని నీళ్లలో కొద్దిగా కలోంజి విత్తనాలు లేదా ఆయిల్ కలుపుకుని తాగితే చాలా త్వరగా బ్లడ్ షుగర్ లెవెల్స్ నియంత్రణలో ఉంటాయి.

ఇక మరో చిట్కా రోజూ ఉదయం పరగడుపున నేరేడు గింజల పొడరు గోరు వెచ్చని నీళ్లలో కలిపి తాగడం అలవాటు చేసుకుంటే వారాల వ్యవధిలోనే మధుమేహం నియంత్రణలో ఉంటుంది. మద్యాహ్నం కొద్దిగా రైస్ ఎక్కువ కూర చేసుకుని తింటూ, రాత్రి మాత్రం రోటీ తీసుకోవడం అలవాటు చేసుకోవాలి. ప్రతిరోజూ రాత్రి 7 -8 గంటల మధ్య భోజనం పూర్తి చేసుకుని..8-10 గంటల మధ్య నిద్రకు ఉపక్రమించాలి. ప్రతిరోజూ తిన్న తరువాత కనీసం 7 నిమిషాలు లైట్ వాక్ అవసరం. రోజూ ఉదయం లేదా సాయంత్రం 20 నిమిషాలు వాకింగ్ చేయాలి.

ఈ అలవాట్లు క్రమం తప్పకుండా పాటిస్తే కచ్చితంగా బ్లడ్ షుగర్ లెవెల్స్ నియంత్రణలో ఉంటాయి. మధుమేహం మరీ ఎక్కువగా ఉంటే ఈ డైట్, అలవాట్లు పాటిస్తూ క్రమంగా మందుల వాడకాన్ని తగ్గించవచ్చు. ఏదేమైనా సరే మధుమేహం అనేది పూర్తిగా ఆహారపు అలవాట్లపైనే ఆధారపడి ఉంటుంది.

చక్కెర తింటే ఎముకల గుల్లబారి పోతాయి



మనిషి శరీర నిర్మాణంలో కీలకంగా ఉండేవి ఎముకలు. ఎముకలు ఆరోగ్యంగా ఉన్నంతవరకే మనిషి ఏ పనైనా చేయగలడు. అందుకే ఎముకలు ఆరోగ్యంగా ఉండేట్టు చూసుకోవడం చాలా అవసరం. బోన్స్ ఆరోగ్యంగా ఉండేందుకు ఎలాంటి ఆహారం తీసుకోవాలి, ఎలాంటి ఆహారం తీసుకోకూడదనే వివరాలు తెలుసుకోవడం చాలా అవసరం.

కొన్ని రకాల ఆహారపు అలవాట్లు ఎముకలకు హాని కల్గిస్తాయని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా తీసుకునే ఆహారంలో కాల్షియం, విటమిన్ అధికంగా ఉండేట్లు చూసుకుంటే బోన్స్ పటిష్టంగా ఉంటాయి. ఎందుకంటే ఎముకల పటిష్టత, ఎదుగుదలలో ఈ రెండు పోషకాలు కీలక భూమిక పోషిస్తాయి. అదే సమయంలో కొన్ని రకాల ఆహార పదార్థాలు ఎముకల్ని బలహీనం చేస్తాయి. అందుకే ఎలాంటి ఆహారం తినకూడదనే ముందుగా తెలుసుకోవాలి.

స్వీట్స్ అనేవి ఆరోగ్యానికి ఏ మాత్రం మంచివి కావు. షుగర్ స్వీట్స్ తినడం వల్ల ఎముకల ఆరోగ్యం ప్రభావితమౌతుంది. షుగర్ అధిక మోతాదులో ఉండే ఆహార పదార్థాలు తినడం వల్ల ఎముకలు బలహీనమైపోతాయి. మరీ ముఖ్యంగా బోన్ డెన్సిటీ తగ్గుతుంది. ఆస్టియోపోరోసిస్ వ్యాధి గ్రస్తులైతే స్వీట్స్ మొత్తానికి దూరం పెట్టాలి. లేకపోతే ఎముకలు గుల్లైపోతాయి.

అదే సమయంలో కెఫీన్ కూడా సరైన మోతాదులోనే తీసుకోవాలి. పరిమితి మించితే తీవ్ర అనర్థానికి దారితీస్తుంది. కెఫీన్ ఉండే పదార్థాలు ఎముకల ఆరోగ్యంపై ప్రభావం చూపిస్తాయి. ఇక మరో ముఖ్యమైంది సోడియం. అంటే ఉప్పు. శరీరానికి ఉప్పు అవసరమే కానీ మోతాదు మించకూడదు. ఎక్కువ సాల్ట్ ఉండే పదార్థాలు ఎముకలను దెబ్బతీస్తాయి. ఉప్పు ఎక్కువైతే శరీరంలో కాల్షియం పరిమాణం తగ్గిపోతుంది. దాంతో ఎముకలు బలహీనంగా మారతాయి. అందుకే ఉప్పు విషయంలో జాగ్రత్తగా ఉండాలి.

ఇక కార్బొనేటెడ్ డ్రింక్స్ ఎక్కువగా తీసుకునే అలవాటుంటే మానుకోవల్సిందే. ఎందుకంటే ఈ అలవాటు మీ ఎముకల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపిస్తాయి. ఎందుకంటే ఇందులో ఉండే యాసిడ్ రక్తంలో ఆమ్లస్థాయిని పెంచేస్తుంది. అంటే పీహెచ్ విలువను పెంచుతుంది. దాంతో ఎముకల్నించి కాల్షియం బయటికొచ్చి బోన్ డెన్సిటీ తగ్గించేస్తుంది.

శరీర నొప్పులు-ప్రమాద సంకేతాలు



అధునిక కాలంలో మనుషులను ఎన్నో సమస్యలు చుట్టుముడుతున్నాయి. జీవనశైలి, అనారోగ్యకరమైన ఆహారం, పని ఒత్తిడి, కుటుంబ బాధ్యతలు ఇలా ఎన్నో విషయాలు పలు రోగాల బారినపడేలా చేస్తున్నాయి. శరీరంలో ఏదో ఒక భాగంలో నొప్పి రావడాన్ని మీరు తరచుగా చూసి ఉంటారు. ఈ నొప్పి సాధారణమైనదిగా.. ఒక్కొసారి తీవ్రంగా ఉంటుంది. కానీ సరాల వల్ల శరీరంలో ఆక్సిజన్ అందకపోవడం వల్ల చాలా కాలంగా మెడ నొప్పి వస్తుంది. అటువంటి పరిస్థితిలో ఈ భాగాల గురించి తెలుసుకోవడం ముఖ్యం.. శరీరంలోని కొన్ని భాగాలలో నొప్పి తలెత్తితే అలర్ట్ అవ్వాలని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ఎప్పుడు వైద్యులను సంప్రదించాలంటే..

ఒక వ్యక్తి తన ఛాతీలో నొప్పిని అనుభవిస్తున్నట్లయితే అలర్ట్ అవ్వాలి. ఈ నొప్పి చాలా కాలంగా వస్తుంటే.. అది గుండెపోటు లక్షణాలలో ఒకటిగా పరిగణించాలి. రక్తం ద్వారా ఆక్సిజన్ గుండెకు చేరుకోనప్పుడు ఇది జరుగుతుంది. ఈ సందర్భంలో, వైద్యుడిని సంప్రదించవలసిన అవసరం ఉంది.

ఒక వ్యక్తి కిడ్నీలో నొప్పిగా అనిపించినప్పుడు.. ఈ నొప్పి చాలా కాలంగా వస్తున్నట్లయితే.. ఇది కిడ్నీల్లో రాళ్ల సంకేతాలని అర్థం చేసుకోవచ్చు. కిడ్నీలో తేలికపాటి నొప్పి కూడా ఇదే సంకేతమని నిపుణులు పేర్కొంటున్నారు.

ఇంకా కాళ్ళలో నొప్పిని అలాగే మీ చేతులు, కాళ్ళలో జలదరింపు, మీ బొటనవేలులో తిమ్మిరి మొదలైనవాటిని అనుభవిస్తున్నట్లయితే.. ఇది సయాటికా లక్షణాలలో ఒకటి కావచ్చు. వైద్యులను సంప్రదించడం మంచిది.

మీరు కడుపులో నొప్పిని అనుభవిస్తున్నా.. దానితో పాటు వికారం, వాంతులు, విరేచనాలు వంటి లక్షణాలను చూస్తున్నట్లయితే, అది ప్యాంక్రియాటైటిస్ లక్షణాలలో ఒకటి కావచ్చు. ఈ సందర్భంలో వైద్యుడిని సంప్రదించవలసిన అవసరం ఉంది.

తలనొప్పితో పాటు, అలసట, చిరాకు, నిరాశ మొదలైన లక్షణాలు కలిగి ఉంటే.. ఇది నాడీ వ్యవస్థలో ఆటంకాలు లేదా మైగ్రేన్ వల్ల వస్తాయని పేర్కొంటున్నారు. అలాంటి వారు తక్షణమే వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నారు.

సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్యాత్మిక సేవ

పరవాడ, (విశాఖ సమాచారమ్): సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరవాడ మండలం ముత్యాలం పాలెం గ్రామంలో శ్రీ మాధవ స్వామి దేవాలయం కేంద్రంగా గురువారం కరపత్రాలు పంపిణీ చేశారు. ధర్మ ప్రచారం లో భాగంగా నెలకు ఒకసారి సామూహిక హారతి వారం వారం భజన ప్రచారంలో ప్రతి ఇంటికి కరపత్రం స్టిక్కర్ ఇవ్వడం గ్రామంలో అనారోగ్యంగా ఉన్న వాళ్లను ఆత్మీయ బంధువులను గుర్తించి వాళ్ళ పేర్లు రాసుకోవడం కోసం గ్రామ అభివృద్ధి అందరూ బాగుండాలని హెూమము కుంకుమ పూజలు గ్రామ కార్మిక జట్టు ద్వారా జరిపించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పరవాడ సబ్ డివిజన్ ధర్మప్రచారక్ వెన్నల అప్పలనాయుడు, మండల సభ్యులు వాసుపల్లి సోమశేఖర్, గ్రామం ధార్మిక జుట్టు అర్జిల్లి కొండమ్మ, సూరాడ బోగమ్మ, అర్జిల్లి నూకమ్మ, కొండబాబు మోస, వాసుపల్లి నమల్లయ్య, మోస రామకృష్ణ, కోరిరి రాజు, అర్జిల్లి మహేష్, సూరాడ ఎల్లాజ. తదితరులు పాల్గొన్నారు.

నగరంలో 21 మంది అరెస్ట్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నగర పోలీస్ కమిషనర్ సి.యం త్రివిక్రమ వర్మ ఐ.పీ.ఎస్ వారి ఆదేశాలతో పోలీసు అధికారులు, సిబ్బంది , ఇసుక, మద్యం, NDPS కేసులు, పేకాట వంటి గేమింగ్లు, టౌన్ న్యూసెన్స్ కేసులు (T.N Act), బహిరంగ మద్యపానం వంటి అసాంఘిక కార్య కలాపాలపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేశారు.

ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధి గేమింగ్ యాక్ట్ నందు ఒక కేసు నమోదు చేసి 21 మందిని అరెస్ట్ చేసి 1,01,190/- రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నారు.

నగరంలో పలు ప్రాంతాలలో 33 మందిపై టౌన్ న్యూసెన్స్ కేసులు నమోదు చేశారు.

పోలీసులు, సెబ్ అధికారులు గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన తరగతులు నిర్వహించారు. అనుమానిత ప్రదేశాలను, పార్కెల్ గోడౌన్లను మరియు షాపులను తనిఖీ చేశారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజాశాంతికి భంగం కలిగించిన 70 మందిపై కేసులు నమోదు చేశారు.

నగరంలో డ్రింక్ అండ్ డ్రైవ్ నందు 41 కేసులు నమోదు చేయబడ్డాయి, ఆటో వయోలేషన్ కేసులు 20, నమోదు చేశారు.

నగరంలోని ప్రజలకు దిశా యాప్ పట్ల అవగాహన కల్పిస్తు 471 మందితో దిశ యాప్ డౌన్లోడ్ చేయించారు.

నగర పోలీసులు వాహన తనిఖీలు, ఎన్స్క్రోమెంట్ కేసులు నమోదు చేయడం, విజబుల్ పోలీసింగ్ నిర్వహించడం, దిశా పెట్రోలింగ్,బీచ్ సాండ్ బందోబస్త్ నిర్వహిస్తూ ట్రాఫిక్ భద్రత నియమాల పట్ల అవగాహన కల్పిస్తున్నారు.

మహిళా పోలీసులు తమ పరిధిలోని సైబర్ క్రైమ్స్,లోన్ యాప్స్,ఓటిపి ఫ్రాడ్స్ మరియు తక్కువ వడ్డీకి సులభతరమైన లోన్లు ఇస్తామని చెప్పి జరిగే మోసాల పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

వైఎస్సార్సీపీ మండల ఇన్ఛార్జ్‌లు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): అమరావతి నుండి అందిన సమాచారం ప్రకారం, వైఎస్సార్సీపీ అధ్యక్షుడు మరియు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైఎస్సార్సీపీకి సంబంధించిన శాఖలకు జోనల్ ఇన్ఛార్జ్‌లను (విశాఖపట్నం, విజయనగరం మరియు అనకాపల్లి) నియమించారు! యువజన విభాగం మండల ఇంచార్జిగా ముత్తంశెట్టి వెంకట శివ సాయి నందీష్, మహిళా విభాగం మండల ఇంచార్జిగా పీలా నాగ వెంకట లక్ష్మి నియమితులయ్యారు. ఈ మేరకు వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది.

ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ విద్యాభ్యాసం : కార్పొరేటర్

అరిలోవ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 13వ వార్డు, రామకృష్ణాపురం గ్రామంలో ఉన్న మండల ప్రాథమిక పాఠశాల లో కొత్త అడ్మిషన్ కొరకు ప్రభుత్వ పాఠశాల ముద్దు- ప్రవేట్ స్కూల్ వద్దు.

ప్రభుత్వ పాఠశాలలో విద్య- భవిష్యత్తుకి వెలుగు అనే నినాదంతో రామకృష్ణాపురం డా" బి. ఆర్. అంబేద్కర్ గ్రామ అభ్యుదయ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 13వ వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ పాల్గొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాడు- నేడు కార్యక్రమంతో ప్రైవేట్ స్కూలుకు దీటుగా గవర్నమెంట్ స్కూలుని అభివృద్ధి చేస్తూ అనేక నదుపాయాలు కల్పిస్తూ జగనన్న విద్యా కానుక, జగనన్న గోరుముద్ద, జగనన్న అమ్మఒడి వంటి పథకాలతో పాటు స్కూల్లో అనేక సదుపాయాలు కల్పిస్తున్నారు. కాబట్టి మీ పిల్లలను ప్రైవేట్ స్కూలుకు కాకుండా గవర్నమెంట్ స్కూల్ కి పంపించండి అని రామకృష్ణాపురం గ్రామంలో ప్రతి ఇంటింటికి వెళ్లి పిల్లల తల్లిదండ్రులను అహ్వానిత కల్పించి స్కూల్లో ఉన్న మౌలిక సదుపాయాలన్నీ కర పత్రాలు ముద్రించి ఇంటింటికి పంచారు. స్కూల్ అభివృద్ధికి నేనెప్పుడూ తోడ్పడతానని జగనన్న ఆశయాలని ముందుకు తీసుకెళ్తానని కార్పొరేటర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్కూలు ప్రధానోపాధ్యాయులు అమ్మి రాజు ,13వ వార్డు ఇన్చార్జి కెల్ల సత్యనారాయణ , రామకృష్ణాపురం గ్రామ అధ్యక్షులు వంకర బాబురావు, సచివాలయం కన్వీనర్, కాకర గోవిందు, కమిటీ సభ్యులు రండి గడ్డం నాయుడు, నల్ల వీరబాబు, కాంట్రేగుల వెంకటేశ్వరరావు, నల్ల సింహాచలం, ఇరి నాగరాజు, చీకటి శ్రీను, మాంత్ర వెంకటరావు, కాటిపాము నాగమణి, స్కూల్ చైర్మన్, ఎస్.కె ఫాతిమా, స్కూల్ వైస్ చైర్మన్ బొడ్డు సాగిన ప్రమీల వాలంటరీలు మరియు రామకృష్ణా పురం గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

స్పాట్ బిల్లింగ్ ఉద్యోగుల సమస్యలపై సమావేశం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఏపీఈపీడీసీఎల్ మీటర్ రీడర్స్ యూనియన్(సిఐటియు) తరపున ఈపీడీసీఎల్ పరిధిలో స్పాట్ బిల్లింగ్ పనులు చేస్తున్న మీటర్ రీడర్లు ఎదుర్కొంటున్న క్రింది సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సమావేశం నిర్వహించారు.

1. పనిదినాల కుదింపు : గతంలో మీటర్ రీడర్ లు నెలలో 16 రోజులు పాటు రీడిరగులు తీసేవారు. దీనిని క్రమేణా తదనంతరం 11 రోజులకు యాజమాన్యం కుదించింది. ఇప్పుడే తాజాగా పిలిచిన టెండర్లలో బిల్లింగ్ పని దినాల ను నెలలో 2 నుండి 10వ తేదీ లోపు (అంటే 9 రోజుల్లో) పూర్తి చేయాలని పేర్కొన్నారు. 16 రోజుల్లో చేసే పనిని తొమ్మిది రోజుల్లో పూర్తి చేయడం మానవ మాత్రులెవరికీ సాధ్యం కాదన్న విషయం మీకు కూడా తెలుసు! 16 రోజులు పని దినాలు ఉన్నప్పుడే రోజుకి 12 గంటలు నిర్విరామంగా పనిచేస్తేనే గాని బిల్లింగ్ పూర్తయ్యేది కాదు. అటువంటిది 9 రోజుల్లోనే పూర్తి చేయాలంటే మీటర్ రీడర్లు రోజుకి ఎన్ని గంటలు పని చేయాలి? 16 రోజులప్పుడు పొద్దున్న ఆరు గంటలకి ప్రారంభిస్తే సాయంత్రం 6 గంటలకు పూర్తయ్యేది.

ఇప్పుడు తొమ్మిది రోజుల్లోనే పూర్తి చేయాలంటే రాత్రి ప్రొద్దుపోయే వరకు పనిచేయాలి. దానికి మీటర్ రీడర్లు సిద్ధపడి చేద్దామనుకున్నా సాయంత్రం ఒక సమయం దాటిన తర్వాత ఇంటి యజమానులు ఇంట్లోకి రానివ్వరు. ఏఇంటి మీటర్ అయినా ఇంటి బయట 5 అడుగులు ఎత్తులో ఉండాలని రూల్స్ చెప్తున్నా ఇంట మీటర్ బయటపెట్టిన ఇళ్లు బహు తక్కువ! దాదాపు 50 శాతం మీటర్లు ఇంట లోపల అదీబెడ్ రూమ్ లోన్, బాత్రూంలోన్, లింటల్స్ మీద్,డాబా మెట్ల క్రింద్ ఉంటున్నాయి. 9 రోజుల్లో బిల్లింగ్ పూర్తి చేయించాలన్న లక్ష్యంతో తాజాగా యాజమాన్యం రోజుకి చేసే సర్వీసుల సంఖ్యను పెంచింది. రోజుకి టౌన్ 180 సర్వీసులు, రూరల్ లో 160 సర్వీసులు అలాగే ఏజెన్సీ లో 120 సర్వీసులు చేరాలని టెండర్లో పేర్కొన్నారు. 2015లో మీటర్ రీడర్స్ కు పీస్ రేట్ నిర్ణయించేటప్పుడు ఒక రోజులో 8 గంటలు పని చేస్తే టౌన్ లో 150, రూరల్ లో 140,ఏజెన్సీలో 110 సర్వీసులు చేయాగలరని నిర్ణయించారు. ఇప్పుడు సర్వీసులు పెంచడానికి హేతు బద్ధత ఏమీ లేదని మా అభిప్రాయం. ఒక ఇంట నుండి ఇంకొక ఇంటికి వెళ్లి బిల్లు తీయడానికి ఐదు నిమిషాలు నగటున పడుతుందనుకుంటే గంటకు 12 సర్వీసులకు బిల్లులు తీయగలరు. అలా ఎనిమిది గంటల్లో 96 సర్వీసులకు బిల్లులు తీయగలరు. అలా కాకుండా 180 సర్వీసులకు బిల్లులు తీయాలంటే 900 నిమిషాలు అంటే 15 గంటలు పడుతుంది. అపార్ట్మెంట్లు ఉన్నచోట తొందరగా బిల్లింగ్ అవుతుంది కానీ విశాఖపట్నంలో ఎక్కువ ఇళ్లు గుట్టల మీద, కొండల మీద ఉన్నాయి. అటువంటి ఇళ్లకు చేరుకోవడానికి అయిదు నిమిషాల కన్నా ఎక్కువ సమయం పడుతుంది. కాబట్టి అపార్ట్మెంట్స్ బిల్లింగ్ చేసేటప్పుడు వచ్చే అడ్వాంటేజ్ కొండల మీద ఉన్న ఇళ్లకు,దూర దూరంగా ఉండే ధనవంతుల ఇళ్లకు వెళ్లి బిల్లింగ్ చేసేటప్పుడు అది నల్లపై అవుతుంది. అలాగే చాలామంది ఇల్లు గేట్ వేసేసి ఎంతకీ తీయకపోవడం జరుగుతోంది. ఈ కారణాలు అన్నింటి వలన రోజుకి 180 సర్వీసులు, 9 దినాల్లో బిల్లింగు పూర్తి చేయడం అనేవి సాధ్యం కాదు. పని దినాలు కుదించడం వల్ల తొమ్మిది రోజుల్లో మీటర్ రీడర్ తీసే బిల్లుల సంఖ్య గతంతో పోల్చితే గణనీయంగా తగ్గిపోతుంది. దీని వలన వారి ఆదాయం ఘోరంగా తగ్గిపోతుంది. మీటర్ రీడర్లలో ఎక్కువ మంది 5 నుండి 7000 ఆదాయంతో ఇంతకాలం పనిచేస్తున్నారు. అటువంటిది రీడిరగులు తీసే బిల్లుల సంఖ్య తగ్గిపోయి ఆదాయం ఇంకా తగ్గిపోతే మీటర్ రీడర్లు తమ భార్యా పిల్లలతో ఎలా బతకాలి? కావున 9రోజులకు పని దినాలను కుదించే ఆలోచ నను విరమించుకోవాలని కోరుతున్నాం.

2) ఈపీడీసీఎల్‌లో పనిచేస్తున్న మీటర్ రీడర్ల పీస్ రేటును యాజమాన్యం 2020 మే నెలలో సవరించింది. దీని ప్రకారం టౌన్ లో పనిచేసే వారికి రూ.3.29 పైసలు,రూరల్ రూ.3.52 పైసలు, ఏజెన్సీకి రూ.4.45 పైసలు చొప్పున చెల్లించాలని యాజమాన్యం నిర్ణయించింది. చాలా మంది కాంట్రాక్టర్లు ఈపీడీసీఎల్ యాజమాన్యం నిర్ణయించిన రేట్లు చెల్లించట్లేదు. ఇప్పుడు మే 2023లో పీస్ రేటును టౌన్‌కు 3.40 పైసలు రూరల్ రూ 3.83 పైసలు మరియు ఏజెన్సీకి రూ.4.67 పైసలకూ పెంచుతూ టెండర్లు పిలిచినట్టు తెలిసింది. పీస్ రేటును టౌన్‌కు11 పైసలు, రూరల్‌కు 31 పైసలు, ఏజెన్సీ కి 19పైసలు మాత్రమే పెంచడం ఏమాత్రం గానూ సరిపోదు. ఈ మూడేళ్లలో నిత్యావసర వస్తువులు,పెట్రోలు, వంట గ్యాస్, కరెంటు, పాలు యొక్క ధరలు ఆకాశమంటిన పరిస్థితుల్లో ఇంత తక్కువ పెంచడం ఎంత వరకు న్యాయం? మే 2020లో 330 పాయింట్లు గానున్న వినిమయ ధరల సూచి, మార్చి 2023 నాటికి 384 పాయింట్లకు చేరింది. మే 2023 నాటికి ఇది ఇంకా పెరుగుతుంది. కావున పెరుగుతున్న ధరల కనుగుణంగా మా పీస్ రేటు పెంచకపోతే మేమెలా బతకాలి.? కావున మా పీస్ రేటు ను గణనీయంగా పెంచాలని మేము డిమాండ్ చేస్తున్నాం.

3) డోర్‌లాక్ పేరుతో 2019 జూల్కి నుండి మీటర్ రీడర్ల జీతాల నుండి వందల రూపాయలు ప్రతి నెలా కోత విధిస్తున్నారు. ఇంటి యజమాని తాళాలు వేసుకుని తీర్థయాత్రలకో విహారయాత్రలకో లేక విదేశాలకో వెళ్ళిపోతే డోర్ లాక్ నమోదు చేయక ఏం చేయాలి? రీడిరగ్ తీసే రోజున యజమాని తాళాలు వేసుకుని బయటకు వెళ్ళిపోతే ఏం చేయాలి? ఇళ్లలో మీటర్లు పెట్టుకున్న వాళ్ళందరికీ తాళీదులు పంపి మీటర్లు బయట బిగించుకోమని చెప్పండి. ఆ పని చేయలేని మీరు మా జీతాల్లో కోత ఎలా విధిస్తారు? కావున డోర్‌లాక్ పేరుతో జీతంలో కోత విధిస్తే సహించేది లేదని తెలియజేస్తున్నాం. అలాగే 2019 జూల్కి నుండి మా జీతాలనుండి విరగ్గోసిన సొమ్మును వడ్డీతో సహా వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం.

4) విద్యుత్ సంస్థకు అదాయాన్ని సమకూర్చడంలో మీటర్ రీడర్ల శ్రమ చాలా కీలకమైనదని మీకు తెలుసు.అటువంటి కీలకమైన పనిని వీరు అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్నారు. బిల్లింగ్ అయిపోయిన తర్వాత డి-లిస్టులు, మీటర్ ఛేంజులు తదితర పనుల్లో వీరు పెర్మనెంట్ సిబ్బందికి సహాయం చేస్తున్నారు. కావున నెలంతా డిపార్ట్మెంట్ నే అంటిపెట్టుకుని ఉండే వీరికి పీస్ రేటు పద్ధతిని రద్దుచేసి నెలవారీ వేతనాలు నిర్ణయించి ఉద్యోగ భద్రత కల్పించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం.

5) స్మార్ట్ మీటర్లతో ఉపాధి పోతుందని మీటర్లందరూ తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఎన్నో ఏళ్లుగా సంస్థనే నమ్ముకుని పనిచేస్తున్న మీటర్ రీడర్లందరికీ సంస్థలోనే ప్రత్యామ్నాయ ఉపాధి కల్పనకు యాజమాన్యం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. మీటర్ రీడర్లలో అత్యధిక శాఖ మంది చదువుకున్న యువకులే ఉన్నారు. వీరంతా డిగ్రీ, ఐటిఐ ఎలక్ట్రికల్ ట్రేడ్‌లో కూడా ఉత్తీర్ణులై ఉన్నవారు. కాబట్టి మీటర్ రీడర్లలో అర్హులైన వారందర్నీ 33 / 11 కెవి సబ్ స్టేషన్లలో షిఫ్ట్ ఆపరేటర్లుగా, వాచ్మెన్‌లుగా నియమించడం ద్వారా మాకు ఉద్యోగ భద్రత కల్పించాలని మేము విజ్ఞప్తి చేసుకుంటున్నాం. అసెంట్లీ సాక్షిగా గౌ? ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారే మీటర్ రీడర్ల యొక్క దయనీయస్థితి గురించి ప్రస్తావించి తప్పక న్యాయం చేస్తానని అన్నారు. కానీ ముఖ్యమంత్రి గారి మాటలకు విరుద్ధంగా మీటర్ రీడర్లను మానసికంగా మరియు శారీరకంగా కూడా తీవ్రమైన ఒత్తిడి గురి చేస్తూ సమస్యల పాలు చేస్తున్నారు.

కావున యాజమాన్యం మానవత్వంతో మీటర్ రీడర్ల యొక్క సమస్యలను పరిష్కరించి వారిని ఆదుకోవాలని కోరుతున్నాము.

కోర్కెలు :

1) పనిదినాల కుదింపు ప్రతిపాదన ఉపసంహరించుకోవాలి.

2) పీస్ రేటు రద్దు చేసి నెలవారీ వేతనాలు అమలు చేయాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి.

3) పెరిగిన ధరలకు అనుగుణంగా మీటర్ రీడర్స్ పీస్‌రేటును సర్వీస్‌కు రూ.9.50 పైసలుగా నిర్ణయించాలి.

4) డోర్ లాక్ మరియు నిల్ సర్వీసులకు శాశ్వత పరిష్కారం చూపేవరకు జీతాల్లో కోతలు విధించరాదు. అలాగే ఇప్పటివరకు జీతాలలో అన్యాయంగా విధించిన కోతలను వడ్డీ తో సహా తిరిగి చెల్లించాలి.

5) స్మార్ట్ మీటర్స్ వస్తున్న నేపథ్యంలో మీటర్ రీడర్లకు సంస్థలోనే ప్రత్యామ్నాయ ఉపాధి కల్పనకు యాజమాన్యం తగు చర్యలు తీసుకోవాలి.

బాల్యపు స్మృతులు - కానరాని గతం

జారే అరుగుల ధ్యాసే లేదు
పిల్ల పై చిరుగుల ఊసేలేదు
అమ్మ చేతి మురుకులు లేవు
అలసట లేని పరుగులు లేవు
ఎత్తరుగులు మొత్తం పోయే
రచ్చబండలూ మచ్చుకు లేవు
ఏధిలో పిల్లల అల్లరి లేదు
తాతలు ఇచ్చే చిల్లర లేదు
ఏడు పెంకులు ఏమైపోయే
ఎద్దు రంకెలు యాడకి పోయె
ఎక్కడా చెదురు తడికెలు లేవు
ఏ తడికికీ భోగి పిడకలు లేవు
కూరలమ్మే సంతలు లేవు
పెరుగులమ్మే ముంతలు లేవు
బువ్వా లాటల విందే లేదు
గవ్వలాటలు ముందే లేదు
కుప్పిగంతులు లేనే లేవు
కళ్ళ గంతలు కానే రావు
డ్రింకు మూతల గోలే లేదు
బచ్చాలాడే ఇచ్చా లేదు
కోతి కొమ్మచ్చి ఏమైపోయే
అవ్వా అప్పచ్చి ముందే పాయె
గూటీ బిళ్ళా గూటికి పోయే
తొక్కుడు బిళ్ళకు రెక్కలు వచ్చె
గచ్చకాయలు మచ్చుకు లేవు
చింత పిక్కలు లెక్కకూ లేవు
ధారగా కారే ముక్కులు లేవు
జోరుగా జారే లాగులు లేవు
కొబ్బరి పుచ్చు కొరుకుడు లేదు
కొండముచ్చుని కెలుకుడు లేదు
బట్టన మురికి అంటక పోయె
మనసుకి మురికి జంటగ చేరె
కాకి ఎంగిలి కరువై పోయే
భుజాన చేతులు బరువై పోయె
అన్ని రంగులూ ఏదకో పోయె
ఉన్న రంగులూ మాసికలాయె
దానికితోడు కరోనా వచ్చె
బళ్ళూ, గుళ్ళూ మూసుక పోయె
బడిగంటల ఊసే లేదు
బడికి పోయే ధ్యాసే లేదు
మూతులన్నీ మాస్కుల పాలు
చేతులన్నీ సబ్బుల పాలు
ఆన్ లైన్ లో పాఠాలాయె
అర్థం కాని చదువులాయె
ప్రశ్నలకు జవాబులుండవు
కొన్నాళ్ళకు ప్రశ్నలే ఉండవు
ప్రస్తుత బాల్యం వెలవెల పోయె
దానికి మూల్యం ప్రస్తుత మాయే
రేపటి సంగతి దేవుడి కెరుక
నేటి బాలలకు తప్పని చురక
బాలానందం లేని జీవితం
మానవాళికే మాయని మరక.
మేమేఅదృష్టవంతులమ్!
1950-70 లో పుట్టిన మేము ఒక ప్రత్యేక తరానికి చెందిన వాళ్ళం. చాలా సాధారణ స్థాయి బళ్ళో చదువుకున్నా, దాదాపు మా తరం వాళ్ళు అన్ని విషయాలలో నిష్ణాతులుగా కనిపిస్తారు.

ఆంగ్ల మాధ్యమంలో చదువుకోకున్నా, మాకు ఆ భాష మీద ఉండే పట్టు అమోఘం. ఒక్క ఆంగ్లమే కాదు మేము చదువుకొన్న ప్రతి విషయంలో ఎంతో ప్రతిభ చూపించేవాళ్ళము. లెక్కలు, సామాన్య శాస్త్రం, సాంఘిక శాస్త్రం ఇంకా అనేక విషయాలు ఎంతో శ్రద్ధతో నేర్చుకునేవాళ్ళము.

పోటీ చాలా ఎక్కువ ఉన్న ఈ రోజుల్లో అదేమంత గొప్ప విషయంగా కనపడకపోవచ్చు. కానీ ఆనాడు ఉన్న లిసామాజిక -ఆర్థిక పరిస్థితులకు మేము సాధించింది చాలా ఎక్కువ అనే చెప్పుకోవాలి.

దాదాపు ప్రతి కుటుంబంలో కనీసం నల్లురు నుండి ఆరుగురు పిల్లలు ఉండేవాళ్ళు. ఇంత పెద్ద కుటుంబం కేవలం తండ్రి సంపాదన పైనే ఆధార పడేది.. అంటే అందరికీ కడుపునిండా తిండి దొరకటమే కష్టం అయ్యేది.

పొద్దున్నే చద్దన్నం, మధ్యాహ్నం మామూలు భోజనం ఉండేది. రాత్రికి కూడా అంతే.

పండగ రోజుల్లో మాత్రం కాస్త ప్రత్యేకంగా ఉండేది. బొగ్గుల కుంపటిలోనో, కట్టెల పొయ్యిలోనో వంటలు చేసి, ఇంత మంది పిల్లలను పెంచిన ఆ నాటి తల్లి-దండ్రుల ఋణం ఎంత ఇచ్చినా తీర్చుకోలేము.

దాదాపు అందరం దుంపల బడిలోనో ప్రభుత్వ ఉచిత పాఠశాలలోనో చదువుకొన్న వాళ్ళమే. మాలో చాలా మంది డిగ్రీ చదువులకు వెళ్లేవరకూ చెప్పులు లేకుండా నడిచిన వాళ్ళమే!

ఆ రోజుల్లో చాలా సాధారణంగా ఉండేది. బడి చదువులు అయిన వెంటనే తల్లి-దండ్రులు తమ బిడ్డలకు ఏదో ఒక ప్రభుత్వ ఉద్యోగం వస్తే చాలు అనుకునేవాళ్ళు.

ఆ రోజులల్లో ప్రభుత్వ డిగ్రీ చేసి PG చేసిన వాళ్ళు తక్కువే.

మా తరం వాళ్లకి సినిమా, రేడియో తప్ప వేరే వినోదం ఉండేది కాదు. మూడు అణాలు ఇచ్చి తెరకు దగ్గరగా కూర్చొని చూసిన సినిమాలు ఎన్నో. అదీ కాకుండా, రేడియోలో పాత కొత్త పాటలు వినటం ఎంతో ఇష్టంగా ఉండేది. ఘంటసాల వెంకటేశ్వరరావు, పిఠాపురం నాగేశ్వరరావు, మాధవపెద్ది సత్యం, సుశీల, లీల, జిక్కీ, గార్లు పాడిన తెలుగు పాటలు అంటే పడి చచ్చేవాళ్ళం ఇక హిందీ పాటల విషయానికొస్తే, పాటల ట్యూన్ ని బట్టి సంగీత దర్శకులెవరో చెప్పే వాళ్ళం. SD బర్మన్, నౌషాద్, మదన్ మోహన్, శంకర్ జైకిషన్, లక్ష్మీ కాంత్ ప్యారేలాల్,కళ్యాణ్ జీ ఆనంద్ జీ ... ఒకరేమిటి, ఎన్ని పేర్లు చెప్పుకోవాలో తెలియదు. ఈ సంగీత సామ్రాట్టులు అందించిన పాటలు ఈనాటికీ శ్రోతల హృదయాలలో చిరస్థాయిగా నిలిచి ఉన్నాయి.

మాకు ఉన్న మరో వినోదం పగలు గూటిబిళ్ళ గోళీలాట ఏడుపెంకులాట బుచ్చలాట.

రాత్రికి హరికథలు బుర్ర కథలు నాటకాలు చూడటం ఇదే వినోద కాలక్షేపం.

ఈ నాటికీ దాదాపు అందరం 70-75 సంవత్సరాలు పూర్తి చేసుకున్నవాళ్ళమే. జీవితంలో ఉన్నత ఉద్యోగాలు చేసుకున్న వాళ్ళమే. పిల్లలను పై చదువులు చదివించి ప్రయోజకుల్ని చేసినవాళ్ళమే!

అయినా ఉత్సాహం ఏమాత్రం తగ్గక ఇంకా యువకుల్లా కనిపిస్తున్నవాళ్ళమే. ఈ వయసులో కూడా మన చిన్నప్పటి స్నేహితులను పేరు పేరునా గుర్తుంచుకొని పిలుస్తున్న వాళ్ళమే.

ఇక మాకన్నా అదృష్టవంతు లెవరుంటారు?

ఆహా! జ్ఞాపకాల దొంతర అంటే ఇదీ!! అచ్చంగా మన బాల్యాన్నిమనమే రాసుకున్నట్టుగానే వుంది.

1950-70 పుట్టిన వారికి అంకితం.

ఐఆర్‌సిటిసి... షిరిడీ, నాసిక్ ప్యాకేజ్

3 రోజుల్లో షిరిడీ, నాసిక్ సందర్శన పూర్తయ్యేలా ఇండియన్ రైల్వే కేటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ సాయి శివమ్ పేరుతో ప్యాకేజిని అందుబాటులోకి తెచ్చింది. ఈ యాత్ర 3 రాత్రులు, 4 పగళ్లు కొనసాగనుంది. తక్కువ సమయంలో తక్కువ ఖర్చుతో ఆధ్యాత్మిక యాత్ర చేయాలనుకుంటున్నవారికి ఇది అనుకూలంగా ఉంటుంది. జూన్ 24 తేదీన మరో ట్రిప్ బయలుదేరనుంది

సికింద్రాబాద్ స్టేషన్ లో ప్రతి శుక్రవారం రైలు ప్రారంభమవుతుంది. నిజామాబాద్, కామారెడ్డి స్టేషన్లలో స్టాప్ ఉంది. యాత్రకు వెళ్లేవారు ఈ రెండు స్టేషన్లలో కూడా రైలు ఎక్కొచ్చు. కంఫర్ట్, స్టాండర్డ్ పేరుతో రెండు ప్యాకేజ్ లు అందుబాటులో ఉన్నాయి. కంఫర్ట్ ఎంచుకుంటే థర్డ్ ఏసీలో, స్టాండర్డ్ అయితే స్లీపర్ లో ప్రయాణం ఉంటుంది. శుక్రవారం సాయంత్రం 6.50 గంటలకు 17064 రైలు (అజంతా ఎక్స్‌ప్రెస్) ప్రారంభమై రెండోరోజు శనివారం ఉదయం 7.10 గంటలకు నాగర్ సోల్ చేరుకుంటుంది.

ఆరోజుకు షిరిడీలోనే బస ఉంటుంది. భక్తులు కావాలనుకుంటే శని సింగనాపూర్ దర్శించుకొని రావచ్చు. మూడో రోజు షిరిడీ నుంచి 90 కిలోమీటర్ల దూరంలో ఉన్న నాసిక్‌కు ప్రయాణం చేయాల్సి ఉంటుంది. త్రయంబకేశ్వరంలోని జ్యోతిర్లింగ ఆలయ దర్శనం తర్వాత పంచవటి దర్శనం ఉంటుంది. సాయంత్రానికి తిరిగి నాగర్‌సోల్ స్టేషన్‌కు చేరుకుంటారు. రాత్రి 9.20 గంటలకు 17063 (అజంతా) రైలును అందుకుంటారు.

తర్వాతరోజు ఉదయం 8.50 గంటలకు రైలు సికింద్రాబాద్ చేరుకుంటుంది. సింగిల్ షేరింగ్ (కంఫర్ట్) - రూ.13,420, సింగిల్ షేరింగ్ (స్టాండర్డ్) - రూ.11,730, ట్విన్‌షేరింగ్ (కంఫర్ట్) - రూ.8,230, ట్విన్ షేరింగ్ (స్టాండర్డ్) - ?6,550గా నిర్ణయించారు.

అలాగే ట్రిపుల్ షేరింగ్ (కంఫర్ట్) - రూ.6,590, ట్రిపుల్ షేరింగ్ (స్టాండర్డ్) - రూ.4,910, చైల్డ్ విత్ బెడ్ (5-11 ఏళ్లు) (కంఫర్ట్) - రూ.5,440, చైల్డ్ విత్ బెడ్ (5-11 ఏళ్లు) (స్టాండర్డ్) - రూ.3,760, చైల్డ్ విత్‌వోట్ బెడ్ (5-11 ఏళ్లు) (కంఫర్ట్)- రూ.5,380, చైల్డ్ విత్‌వోట్ బెడ్ (5-11 ఏళ్లు) (స్టాండర్డ్)- రూ.3690గా ఉంటుంది. ఉదయం బ్రేక్ ఫాస్ట్, ట్రావెల్ ఇన్సూరెన్స్, లోకల్ గా జర్నీ ఐఆర్‌టీసీ కల్పిస్తుంది. మిగతావన్నీ ప్రయాణికులే భరించాలి.

ప్రపంచ పర్యావరణ దినోత్సవ పోటీలను జయప్రదం చేయండి

ఏపీ కాలుష్య నియంత్రణ మండలి, గ్రీన్ క్లైమేట్ టీం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రపంచ పర్యావరణ దినోత్సవ పోటీలను జయప్రదం చేయండి అని ఏపీ కాలుష్య నియంత్రణ మండలి, గ్రీన్ క్లైమేట్ టీం లు సంయుక్తంగా కోరాయి. ఈ మేరకు విశాఖపట్నంలో ద్వారకా నగర్ లో బి వి కె కాలేజ్ ఎదురుగా ఉన్నపౌర గ్రంథాలయంలో ఈనెల 29వ తేదీ సోమవారం ఉదయం ఎనిమిది గంటల నుండి డ్రాయింగ్, వ్యాసరచన, ఎలోక్యూషన్, క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఒకటవ తరగతి నుండి ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థుల వరకు ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చని పైన పేర్కొన్న రెండు సంస్థలు పేర్కొన్నాయి. "సొల్యూషన్ టు ప్లాస్టిక్ పొల్యూషన్ "అనే ఇతివృత్తం మీద ఈ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. చిత్రలేఖనం పోటీల్లో పాల్గొనే వాళ్లకు డ్రాయింగ్ షీట్ మాత్రమే ఇస్తామని అన్నారు. వ్యాసరచన పోటీల్లో పాల్గొనే వారికి తెల్ల కాగితాలు తామే ఇస్తామన్నారు. వేసవికాలం కాబట్టి ఎవరు తాగే నీరు వాళ్లే తెచ్చుకోవాలని కోరారు. ఉదయం ఎనిమిది గంటల నుండి 12 గంటల వరకు ఈ పోటీలు నిర్వహిస్తామన్నారు. ఎనిమిది గంటలకు డ్రాయింగ్ కాంపిటేషన్, 9 గంటలకు వ్యాసరచన పోటీలు, 10 గంటలకు ఎలోక్యూషన్, 11 గంటలకు క్విజ్ పోటీలు నిర్వహిస్తామన్నారు. ఈ పోటీలకు సంబంధించి ఇతర అంశాల కోసం సంప్రదించవలసిన మొబైల్ నెంబర్లు 7032781461, 8333849955.

అదే జరిగితే బజరంగ్‌దళ్‌ను నిషేధిస్తాం

తాము అధికారంలోకి వస్తే బజరంగ్‌దళ్‌ను నిషేధిస్తామంటూ కర్ణాటక ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. తాజాగా కర్ణాటక మంత్రి ప్రియాంక్ ఖర్గే అలాంటి వ్యాఖ్యలే చేసి చర్చకు తెరలేపారు. రాష్ట్రంలో శాంతికి భంగం కలిగించే ఏ సంఘమైనా నిషేధిస్తామని, అది బజరంగ్ దళ్ అయినా, అలెన్సెస్ అయినా ఒకటేనని స్పష్టం చేశారు. విధాన సభలో నిన్న విలేకరులతో మాట్లాడుతూ ఆయనీ వ్యాఖ్యలు చేశారు.

కర్ణాటకను తాము అన్ని మతాలకు శాంతివనంగా మారుస్తామన్న ఆయన.. ప్రశాంతతకు భంగం కలిగిస్తే ఎవరైనా సరే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. అలాగే, గత ప్రభుత్వం చేసిన హిజాబ్, హలాల్‌కట్, మతమార్పిడి బిల్లు, గోవధ నిషేధ చట్టాలను ప్రభుత్వం మరోమారు పరిశీలిస్తుందన్నారు. అయితే, టిప్పు సుల్తాన్ జయంతిని చేపట్టే విషయంలో ప్రభుత్వ వైఖరిని దాటవేశారు. సామాజిక మాధ్యమాల్లో కొన్ని హిందూ సంఘాలు అసభ్యకర పోస్టులు పెడుతున్నాయని, మతం ముసుగులో ఎవరైనా రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తే చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు.

ఈనెల 27న గడప గడపకు మన ప్రభుత్వం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర పరిశ్రమల శాఖమంత్రి గుడివాడ అమర్నాథ్ ఈ నెల 27వ తేదీ మధ్యాహ్నం 4 గంటలకు స్థానిక 82 వ వార్డు 4 వ సచివాలయం పరిధి నర్సింగరావుపేటలో గడప గడపకి మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొంటారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి పట్టణ శాఖ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు తెలిపారు. నాలుగవ సచివాలయంలో మంత్రి అమర్నాథ్ పర్యటనపై గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అలాగే నర్సింగరావుపేట టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ ఏరియాలో 26 లక్షల రూపాయలతో రహదారి, కాలువల నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేస్తారని చెప్పారు. స్థానిక కార్పొరేటర్ మందపాటి సునీత మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ముందుగా స్థానికులు అందరికీ తెలియజేసి, వారందరినీ భాగస్వామ్యులుగా చేయాలన్నారు. అన్ని ప్రాంతాల సిబ్బంది, వాలంటీర్లు ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ ప్రాంత సిబ్బందికి సహకరించాలన్నారు. జోనల్ కమిషనర్ వెంకటరమణ మాట్లాడుతూ మంత్రి పర్యటించే ప్రాంతంలో ముందుగా సచివాలయ అధికారులు, సిబ్బంది, వాలంటీర్లు తిరిగి ఆ ప్రాంత అభివృద్ధి పనులు, సమస్యలపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకోవాలన్నారు. ముందుగా ఆ ప్రాంతంలో అవగాహన ఉంటే మంత్రి , ఉన్నతాధికారుల ముందు ఎటువంటి ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి రాదన్నారు. ఈ కార్యక్రమంలో సీఈవో ఈశ్వరి, ఈ పి డి దొర, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండూరి రవి, కుందల రామకృష్ణ, అల్లు త్రినాథ్, కుంద్రపు సత్తిబాబు, చవితిన నూకరాజు, నాగేశ్వరరావు, కోన ఉమ, సింగంపల్లి నాగరాజు, పేలూరు కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

మద్యపానం రద్దు కోరుతూ పిఠాపురంలో ఆందోళన

పిఠాపురం, (విశాఖ సమాచారమ్): మద్యపాన వ్యతిరేక ప్రచార కమిటీ పిఠాపురం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మద్యపానాన్ని రద్దు చేయాలని కోరుతూ పిఠాపురం కోర్టు వద్ద పోస్టర్ ఆవిష్కరణ చేశారు, ఈ సందర్భంగా మద్యపాన వ్యతిరేక ప్రచార కమిటీ జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎన్ సూర్యనారాయణ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మెరుగ రాజారావు మాట్లాడుతూ అప్పటి తెలుగుదేశం పార్టీ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు అధికారంలోకి రాగానే మొట్టమొదటి ఫైలుపై మద్యపానం నిషేధానికి ఒక కలం పోటుతో రద్దు చేయడం వల్ల రాష్ట్రంలో ప్రజలు ముఖ్యంగా మహిళలు మా కుటుంబాలు బాగుపడతాయని ఉద్దేశంతో ఆనంద ఉత్సవాలు జరుపుకున్నారని అన్నారు, ఎన్టీఆర్ అనంతరం అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు మరలా మద్యపానాన్ని అమలుకు పూనుకోవడం వలన ప్రజలు ఆందోళన చెందారని అన్నారు అలాగే అప్పటి ప్రతిపక్ష నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వస్తే మద్యపానాన్ని నిషేధిస్తామని హామీ ఇచ్చారని అధికారంలోకి వచ్చి నాలుగున్నర ఏళ్ళు గడుస్తున్న మద్యపానం నిషేధించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు పాలకవర్గాలు సంక్షేమ కార్యక్రమాలు అమలుకు మద్యంపైనే ఆధారపడుతున్నారని ఈ విధానాల వల్ల ప్రజలు మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇప్పటికైనా పాలకులు మద్యాన్ని నిషేధించి ప్రజల ఆరోగ్యాలు కాపాడాలని వారు ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో పిఠాపురం బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ ఎం ఆలీ. అడ్వకేట్స్ ఎం సత్యవతి, కృష్ణవేణి , రమణి, బంగారు రామకృష్ణ, గుంటముక్కల భాస్కర్, కొత్త సురేష్, దల్లి శ్రీనివాస్ మద్యపాన వ్యతిరేక ప్రచార కమిటీ నాయకులు కరణం విశ్వనాథం, డేగల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

నిద్రిస్తున్న చిన్నారిపైనుంచి వెళ్లిన కారు, పసిపాప మృతి

ఉపాధి కోసం ఓ కుటుంబం కర్ణాటక రాష్ట్రం నుంచి హైదరాబాద్ నగరానికి వచ్చింది. కూలీ పనులు చేసుకుంటూ ఆ కుటుంబం జీవిస్తోంది. ఈ క్రమంలో కూలీ పనుల్లో నిమగ్నమైన తల్లి.. తన కూతురు నిద్రపోవడంతో ఓ భవనం పార్కింగ్ ప్లేస్‌లో భాళీగా ఉన్న స్థలంలో పడుకోబెట్టింది. అయితే, కాసేపటికే ఓ కారు ఆ చిన్నారిపైనుంచి వెళ్లింది. దీంతో ఆ పసిపాప అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. దీంతో అమె తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు. ఈ విషాద ఘటన హయత్‌నగర్‌లో చోటు చేసుకుంది.

ఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. కర్ణాటక రాష్ట్రానికి చెందిన కవిత, రాజు అనే దంపతులు గత మూడు సంవత్సరాలుగా నగరంలో కూలీ పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. తమకు ఏడేళ్ల వయస్సున్న కుమారుడు, మూడేళ్ల పాప లక్ష్మి ఉన్నారు. లెక్చరర్స్ కాలనీలో బాలాజి ఆర్కేడ్ అపార్ట్‌మెంట్ పక్కన నిర్మాణంలో ఉన్న ఓ భవనంలో శ్లాబు పనులు చేస్తున్నారు.

బుధవారం మధ్యాహ్నం తమతోపాటే వచ్చిన చిన్నారి లక్ష్మి(3)ని తల్లి కవిత నిద్రపుచ్చింది. నీడ ఉండటంతో పక్కనే ఉన్న అపార్ట్‌మెంట్‌లోని పార్కింగ్ స్థలంలో చిన్నారిని పడుకోబెట్టింది. ఆ తర్వాత నిర్మాణ పనిలో నిమగ్నమైంది. ఈ క్రమంలోనే పెను విషాదం చోటు చేసుకుంది.

అదే సమయంలో అపార్ట్‌మెంట్‌లో నివసించే హరిరామకృష్ణ అనే వ్యక్తి తనకు కేటాయించిన పార్కింగ్ స్థలంలో పాప పడుకుని ఉండటాన్ని గమనించకుండా కారును పార్క్ చేసేందుకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో పాప తలపైకి కారు ముందు చక్రం ఎక్కడంతో తీవ్రగాయాలపాలై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. ఈ దారుణాన్ని చూసిన అమె తల్లి కన్నీరుమున్నీరుగా విలపించింది. వెంటనే స్థానికుల సాయంతో ఆస్పత్రికి తీసుకెళ్లగా అప్పటికే చిన్నారి మృతి చెందిందని వైద్యులు నిర్ధరించారు.

బతుకుదెరువు కోసం వస్తే తన చిట్టితల్లి ప్రాణాలు పోయాయని గుండెలవిసేలా రోదించింది ఆ పాప తల్లి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. సీసీ టీవీ కెమెరాలో నమోదైన ప్రమాద దృశ్యాలను పరిశీలించారు. వాటి ఆధారంగా దర్యాప్తు చేస్తున్నారు. తమకు న్యాయం చేయాలని ఆ పాప తల్లిదండ్రులు కోరుతున్నారు.

కాకినాడలో మినీ ఒలింపియాడ్-2023

కాకినాడ, (విశాఖ సమాచారమ్): క్రీడాకారులను ప్రోత్సహించే దిశగా ఈనెల 30,31వ తేదీల్లో రెండు రోజుల పాటు 12వ జిల్లా మినీ ఒలింపియాడ్-2023 నిర్వహించడం జరుగుతుందని ఒలింపియాడ్ నిర్వాహక కమిటీ అధ్యక్షుడు డా.ముత్తా నవీన్, ప్రెసిడెంట్ ఎమ్.ఎ.దీన్, కో-ఆర్డినేటర్ కె.పద్మనాభం అన్నారు.సెంట్రల్ అర్గనైజింగ్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర జిమ్నాస్టిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు దివంగత ఎస్.శ్రీరామరాజు జ్ఞాపకార్థం ఈ 12వ మినీ ఒలింపియాడ్ లో 14సంవత్సరాల లోపు బాలబాలికలకు వారి వేసవి శిక్షణా శిబిరాలలో పాటించు వుంటాయని తెలిపారు. కబడ్డీ-సామర్లకోటలో,జిమ్నాస్టిక్స్, తెక్వాండో,హాకీ,వైట్ లిఫ్టింగ్, షటిల్ బ్యాడ్మింటన్, బాస్కెట్ బాల్,అథ్లెటిక్స్ కాకినాడ జిల్లా క్రీడా మైదానంలో,జాడో-జగ్గంపేట, బాక్సింగ్-తాటిపాక, చెస్-రాజోలు, ఆర్చరీ-పిఠాపురం/రాపులపాలెం,స్విమ్మింగ్, స్క్వాష్-హెలికాన్ బైస్స్ లో ఉంటాయన్నారు.31వ బహుమతి ప్రధానం ఉంటుందన్నారు.క్రీడలు జీవితంలో దేశానికి ఎంతో ఉపయుక్తంగా వుంటాయని తెలిపారు.ఈ అవకాశం క్రీడాకారులు వినియోగించుకోవాలని సూచించారు.

ఆదర్శ పాఠశాలలలో ఇంటర్మీడియట్ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

విజయనగరం: ఆంధ్రప్రదేశ్ లోని 162 మోడల్ స్కూల్స్ లో 2023-24 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం లో విద్యార్థుల ప్రవేశం కోసం ఆన్లైన్ ద్వారా ఎం.పి.సి, బై.పి.సి, ఎం.ఈ.సి, సి.ఈ.సి గ్రూప్ లలో ఉచిత విద్య పొందగోరు విద్యార్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు స్కూల్ ఎడ్యుకేషన్ కమీషనర్ ఎస్. సురేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఆదర్శ పాఠశాలలలో బోధన మాధ్యమం ఆంగ్లం లో ఉంటుంది, విద్యకు అభ్యసించుటకు ఎటువంటి ఫీజులు చెల్లించనవసరం లేదని స్పష్టం చేసారు.

సంబంధిత జిల్లాల్లో ప్రభుత్వ లేక ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలలో 10 వ తరగతి లో ఉత్తీర్ణత చెందిన విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని , దరఖాస్తు వివరాల కోసం http:amps.apcfss.in http://cse.ap.gov.in వెబ్సైటు ను సందర్శించాలన్నారు.

అభ్యర్థులు ఈ నెల 22 నుండి జూన్ 6 లోపల నెట్ బ్యాంకింగ్/క్రెడిట్/డెబిట్ కార్డు లను ఉపయోగించి గేట్ వే ద్వారా అప్లికేషను రుసుము చెల్లించిన తర్వాత వారికి ఒక జనరల్ నెంబర్ కేటాయించబడుతుందని, ఆ నెంబర్ ఆధారంగా పై తెలిపిన వెబ్సైటు లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు రుసుము ఓసి, బీసి, ఈ.డబ్లు.ఎస్ లకు 200/- రూ.లు , ఎస్.సి , ఎస్.టి లకు 150/- రూ.లు చెల్లించాలని తెలిపారు. ప్రవేసములు 10 వ తరగతి మార్కుల మెరిట్ ద్వారా రిజర్వేషన్ రూల్స్ ప్రకారం కేటాయింపు ఉంటుందని, ఇతర వివరాలకు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ను , లేక సంబంధిత జిల్లా విద్య శాఖాధికారి , మండల విద్యా శాఖాధికారి ని సంప్రదించాలని తెలిపారు.

మర్యాదపూర్వక భేటీ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్‌ని వైఎస్ఆర్‌సీపీ అనుబంధ మహిళా విభాగం జోనల్ ఇన్‌చార్జి పీలా వెంకట లక్ష్మి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. విశ్వవిద్యాలయంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ఆమె ప్రశంసించారు. ఇటీవల నిర్వహించిన ఉద్యోగ విజయోత్సవం నూతన సంస్కృతికి నాంది పలికిందన్నారు. తల్లిదండ్రుల సమక్షంలో ఉద్యోగ నియామపత్రాలను అందించడం, విద్యార్థుల తల్లిదండ్రులను సత్కరించడం వంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించి ఏయూ ఆదర్శంగా నిలచిందన్నారు.

తిరుమల ఘాట్ రోడ్డులో ఏం జరిగింది, ఎలక్ట్రిక్ బస్సుకు ఏమైయ్యింది ?

తిరుమల/తిరుపతి: కలియుగ దైవం శ్రీవెంకటేశ్వరస్వామి కొలువుతీరిన తిరుమలలో కాలుష్యం పూర్తిగా నివారించడానికి టీటీడీ అధికారులు అనేక చర్యలు తీసుకుంటున్నారు. తిరుమలలో విద్యుత్ బస్సులు, వాహనాలు నడపడానికి చర్యలు తీసుకున్నారు. ఇప్పటికే తిరుమలలో ప్లాస్టిక్ ను నిషేధించడానికి టీటీడీ అనేక చర్యలు తీసుకుంది.

తిరుపతి నుంచి తిరుమలకు, తిరుమల నుంచి తిరుపతికి సంచరిస్తున్న విద్యుత్ బస్సు (ఎలక్ట్రిక్ బస్సు) తిరుమల ఘాట్ రోడ్డులో ప్రమాదానికి గురి కావడంతో శ్రీవారి భక్తులు హడలిపోయారు. ఇటీవల మేఘా ఇంజనీరింగ్ సంస్థకు చెందిన ఒలెక్ట్రా ఎలక్ట్రిక్ బస్సును తిరుమల-తిరుపతి ఘాట్ రోడ్డుల మార్గంలో సంచరించడానికి ప్రవేశపెట్టారు.

బుధవారం మద్యాహ్నం తిరుమలలో 29 మంది శ్రీవారి భక్తులను ఎక్కించుకున్న ఎలక్ట్రిక్ బస్సు తిరుపతికి బయలుదేరింది. ఘాట్ రోడ్ మీదుగా తిరుపతికి వెలుతున్న బస్సు 28, 29వ మలుపు మధ్యలో ఒక్కసారిగా బస్సు అదుపుతప్పి రోడ్డు డివైడర్ ను ఢీకొనింది. అంతే వేగంతో బ్యారికేడ్లను ఢీకొట్టిన బస్సు లోయలోకి వెళ్లి ఓ చెట్టుకు ఢీకొని పట్టేకొట్టింది.

బస్సు ప్రమాదం జరిగిన ప్రాంతంలో సుమారు 8 నుంచి 10 మీటర్ల లోయ ఉండటంతో ప్రయాణికులు హడలిపోయారు. అయితే దేవుడి దయవలన బస్సు అక్కడే పట్టుకొట్టడంతో పెద్ద ప్రమాదం తప్పి శ్రీవారి భక్తులకు గాయాలైనాయి, అదే

సమయంలో అటువైపు వెలుతున్న ఎస్వీఎఫ్ సిబ్బంది బస్సు దగ్గరకు వెళ్లి బస్సు ముందు అడ్డాలు పగలగొట్టి ప్రయాణికులను రక్షించారు.

తిరుమల నుంచి తిరుపతి వెలుతున్న ఎలక్ట్రిక్ బస్సులో ప్రయాణిస్తూ రోడ్డు ప్రమాదంలో గాయాలైన క్షతగాత్రులను తిరుపతిలోని బర్డ్ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో 8 మంది శ్రీవారి భక్తులకు గాయాలైనాయని అధికారులు తెలిపారు. తిరుమల-తిరుపతి ఘాట్ రోడ్డులో బుధవారం జరిగిన బస్సు ప్రమాదంపై విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి గురువారం అధికారులను ఆదేశించారు.

డౌన్ ఘాట్ రోడ్డులో కూడా కాంక్రీట్ తో రీటైనింగ్ వాల్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని టీటీడీ చైర్మన్ వైవి. సుబ్బారెడ్డి అధికారులకు సూచించారు.తిరుమల-తిరుపతి ఘాట్ రోడ్డు లో బస్సు ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని గురువారం టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి పరిశీలించారు. ప్రమాదం జరిగిన తీరు, ఇందుకు దారితీసిన కారణాలు ఏమై ఉండొచ్చు అనే అంశాలపై టీటీడీ చైర్మన్ వైవి. సుబ్బారెడ్డి అధికారులతో చర్చించారు.

ఈ సందర్భంగా వైవి. సుబ్బారెడ్డి మీడియాతో మాట్లాడారు. బస్సు లో సాంకేతిక ఇబ్బందులేమీ లేవని ఓలెక్ట్రా సంస్థ ప్రతినిధులు, ఆర్టీసీ అధికారులు సమాచారం ఇచ్చారని ఆయన అన్నారు. అతి వేగం లేదా డ్రైవర్ నిర్లక్ష్యం ప్రమాదానికి కారణమై ఉండొచ్చని, దీని పై విచారణ జరపాలని అధికారులను ఆదేశించామని టీటీడీ చైర్మన్ వైవి. సుబ్బారెడ్డి చెప్పారు. శ్రీ వెంకటేశ్వర స్వామి దయవల్ల బస్సులోని ప్రయాణికులెవరికీ పెద్ద గాయాలు కాలేదని టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి అన్నారు.

తిరుమలకు వచ్చిన భక్తులను క్షేమంగా తిరుపతికి చేర్చడానికి టీటీడీ అన్ని భద్రతా చర్యలు తీసుకుంటుందని టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి చెప్పారు. ఇలాంటి ప్రమాదాలు మరోసారి జరగకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైతే విద్యుత్ బస్సుల డ్రైవర్లకు మరోసారి శిక్షణ ఇప్పించాలని టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి సూచించారు.టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి వెంట టీటీడీ సీఏవీఎస్ నరసింహా కిషోర్, రవాణా విభాగం జేఎం శేషారెడ్డి, ఆర్టీసీ ఆర్ ఎం చెంగల్ రెడ్డి, ఓలెక్ట్రా విద్యుత్ బస్సుల తయారీ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

చరిత్రలో నిలిచిపోయేలా ఎన్టీఆర్ శతజయంతి

కాకినాడ, (విశాఖ సమాచారమ్): తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఆంధ్రుల ఆరాధ్య దైవం మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు శత జయంతి ఉత్సవం, తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమాలు ఈనెల 27,28 రాజమండ్రిలో భారీ జన సందోహం నడుమ కనీవినీ ఎరుగని రీతిలో చరిత్రలో నిలిచిపోయేలా నిర్వహించేందుకు సన్నహాలు చేపట్టడం జరిగిందని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ తెలిపారు. గురువారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నిర్వహించే మహానాడు కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు అవరోధాలు సృష్టిస్తుందని తెలిపారు.ఎన్ని కుట్రలో పన్నాగాలు చేపట్టిన పోలీస్ యంత్రాంగం కుటిల ప్రయత్నాలు చేపట్టినప్పటికీ వాటిని అధిగమించి గతంలో జరగని విధంగా భవిష్యత్తులో ఎవరూ చేయని విధంగా ఈ మహానాడు నిర్వహించడం జరుగుతుందని ఖరాఖండిగా చెప్పారు.గత ప్రభుత్వాలు అధికారంలో ఉన్న ప్రతిపక్షాలు చేపట్టే కార్యక్రమాలకు ఎంతో కొంత పరోక్ష సహకారం అందించడం అనవాయితీగా వస్తుందని కానీ నేటి అరాచక ప్రభుత్వంలో ప్రతిపక్ష పార్టీలకు అడుగడుగున అవమానాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు.మహానాడు కార్యక్రమానికి ఆర్టీసీ బస్సులను విద్యాసంస్థల బస్సులను నిలుపుదల చేయడం ఈ ప్రభుత్వ చేతనానితనానికి నిదర్శనం అన్నారు.ఇప్పటికీ కాకినాడ పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించిన ఏడు నియోజకవర్గాల తెలుగుదేశం పార్టీ నాయకులను స్వయంగా కలిసి మహానాడు వచ్చే కార్యకర్తల వివరాలు సంఖ్య సేకరించడం జరిగిందని ఈ ఏడు నియోజకవర్గాల నుండి సుమారు 70000 మంది పైగా కార్యకర్తలు మహానాడు కార్యక్రమానికి తరలిరానున్నారన్నారు.ఇంకా నాయకులు టికెట్ కోసం ఆశించే ఆశావహులు వర్గ వైశాల్యాలను విడిచి ఏకతాటిపైకి వచ్చి భారీ ఎత్తున కార్యకర్తలు అభిమానులను తరలించేందుకు వాహనాలను సిద్ధం చేసుకునే పనిలో ఉండాలని సూచించారు. మహానాడు కార్యక్రమానికి హాజరయ్యే కార్యకర్తలకు భోజన వసతి సౌకర్యాలు కల్పించడం జరిగిందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పింకే శ్రీనివాస్ బాబా, రూరల్ తెలుగుదేశం పార్టీ నాయకులు పేరా బత్తుల రాజశేఖర్,సీతయ్య దొర,మట్టా అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విశాఖ సమాచారమ్
ప్రతులకు, ప్రకటనలకు
సెల్: 9393949345
8247526179

క్రీడలను ప్రోత్సహించేందుకే క్రికెట్ కిట్లు

జనసేన నేత శ్రీధర్

పిఠాపురం, (విశాఖ సమాచారమ్): క్రీడలను ప్రోత్సహించేందుకే యువతకు క్రికెట్ కిట్లు పంపిణీ చేయడం జరిగిందని పిఠాపురం నియోజకవర్గం జనసేన నాయకుడు,త్రి విష్ణు హాస్పిటల్ అధినేత డా.పిల్లా.శ్రీధర్ అన్నారు. గురువారం పిఠాపురం నియోజకవర్గం ఉప్పాడ కొత్తపల్లి మండలం అమీనాబాద్,ఉప్పాడ, మాయాపట్నం, సూరాడపేట, కొత్తపల్లి, వాకతిప్ప,తదితర గ్రామాలలోని యువకుల క్రీడ రంగాన్ని ప్రోత్సహిస్తూ యువతకు మరింత ఉత్సాహపిచ్చేలా యువతకు క్రికెట్ కిట్లు అందజేయడం జరిగిందన్నారు. యువత అన్ని రంగాల్లోను ముందు ఉండాలని, అదేవిధంగా క్రీడారంగంలో యువత ముందు ఉండాలని వారి క్రీడన్నుత్తికి మరింత ఉత్సాహాన్ని అందించే విధంగా క్రికెట్ కిట్లు అందజేసినట్లు జనసేన నాయకులు డా.పిల్లా తెలిపారు.అదేవిధంగా యువతకు జనసేన పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కూడా యువతకు ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నారని ఇటీవల జరిగిన యువశక్తి కార్యక్రమం కూడా యువత కోసమే ఏర్పాట్లు చేసినట్లు డా.పిల్లా శ్రీధర్ తెలిపారు. నియోజకవర్గంలోని యువతకు ఎప్పుడు అండగా ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర మత్స్యకార నాయకులు కంబాల దాసు, మత్స్యకార నాయకులు పల్లేటి బాపన్న దొర,వంక కొండబాబు, కొత్తపల్లి రాజు,వైలపల్లి రవి, పెనుపాతూల వీరబాబు,కాట్టు రాజు,జ్యోతుల శివ,వైలపల్లి రాజు,బొంతల వెంకటరావు, కోన రాంబాబు,బొజ్జ గోపీకృష్ణ, కారావుర్తెడ్డి వెంకటేష్ , మేడిశెట్టి కామేష్ ,సంజీవ్, క్రీడాకారులు జనసైనికులు పలుపంచుకోవడం జరిగింది.

ట్రైనీ సహాయ కలెక్టర్‌గా సహదిత్ వెంకట త్రివినాగ్

విజయనగరం: జిల్లాకు శిక్షణ నిమిత్తం కేటాయించిన ట్రైనీ సహాయ కలెక్టర్ బి. సహదిత్ వెంకట త్రివినాగ్ గురువారం కలెక్టర్ కార్యాలయంలో విధుల్లో చేరారు. జిల్లా కలెక్టర్ శ్రీమతి నాగలక్ష్మి ఎస్ ను కలెక్టర్ ఛాంబరులో కలసిన అనంతరం కలెక్టర్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. 2022 సివిల్ సర్వీసెస్ బ్యాచ్‌కు చెందిన అధికారి 23 సంవత్సరాల వెంకట త్రివినాగ్ హైదరాబాద్ ఐఐటిలో మెటలర్జీ బ్రాంచిలో 2020లో బిటెక్ పూర్తి చేశారు. విజయవాడ, విశాఖపట్నం, ముంబై తదితర నగరాల్లో పాఠశాల విద్యను పూర్తిచేసి సి.బి.ఎస్.ఇ. అఖిల భారత పరీక్షల్లో అలిండియా టాపర్‌గా నిలిచారు. వెంకట త్రివినాగ్ తండ్రి బి.జయకుమార్ ప్రస్తుతం హైదరాబాద్‌లో అదాయపన్ను శాఖ చీఫ్ కమిషనర్‌గా చేస్తున్నారు. జయకుమార్ స్వస్థలం విశాఖ.

బాడ్మింటన్, వ్యాయామం అంటే తనకు ఎంతో ఇష్టమని వెంకట త్రివినాగ్ చెప్పారు. క్రీకాళంలో నిర్వహించిన చదరంగం టోర్నమెంట్‌లో గతంలో పాల్గొన్నట్లు వివరించారు. తన తండ్రి నుంచి స్ఫూర్తి పొంది పబ్లిక్ సర్వీస్ రంగంలో పనిచేయాలని భావించానని అందువల్లే సివిల్ సర్వీసెస్‌ను తన కేరీర్‌గా ఎన్నుకున్నట్టు చెప్పారు.

ఫ్యామిలీ డాక్టర్ సేవలను వినియోగించుకోండి

విజయనగరం: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఫ్యామిలీ డాక్టర్ సేవలను వినియోగించుకోవాలని, జిల్లా వైద్యారోగ్య శాఖాధికారిణి డాక్టర్ ఎన్‌వి రమణకుమారి కోరారు. తన కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ఫ్యామిలీ ఫిజిషియన్ సేవల గురించి వివరించారు. ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా అక్టోబరు 21 నుంచీ, ప్రతి పిహెచ్‌సి వైద్యులు 104 వాహనాల ద్వారా నెలలో రెండుసార్లు గ్రామాలకు వెళ్లి, వారి ఊరిలోనే వైద్యాన్ని అందించడం జరుగుతోందని చెప్పారు. దీనికోసం గ్రామాల్లో హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్లను కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వైద్యులు ఉదయం 9 గంటలు నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సాధారణ పేషెంట్లను చూస్తున్నారని, మధ్యాహ్నం నుంచి బాలింతలు, మంచానికే పరిమితమైన రోగులు, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, హాస్టళ్లలోని పిల్లలకు ఆరోగ్య తనిఖీలను నిర్వహిస్తున్నారని చెప్పారు. జిల్లాలో ఇప్పటివరకు సుమారు 2.23లక్షల మందికి వైద్యాన్ని అందించడం జరిగిందన్నారు. ఉచితంగా మందులను అందించడమే కాకుండా 14 రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలను కూడా అక్కడే చేస్తున్నారని అన్నారు. ఇసిజి, హీమోగ్లోబిన్, గర్భ నిర్ధారణకు యూరిన్ టెస్ట్, ర్యాండమ్ గ్లూకోజ్ టెస్ట్ (షుగర్), మలేరియా టెస్ట్, హెచ్‌బిబి టెస్ట్, డెంగ్యూ టెస్ట్, మల్టీపారా యూరిన్ స్ట్రిప్స్, ఆయోడిన్ టెస్ట్, వాటర్ టెస్టింగ్, హెపటైటిస్ బి పరీక్ష, పైలేరియాసిస్ పరీక్ష, సిఫ్లిస్ ర్యాపిడ్ టెస్ట్, విజువల్ ఇన్స్‌పెక్షన్, స్పూటమ్ తదితర పరీక్షలను నిర్వహిస్తున్నారని చెప్పారు. ఈ పరీక్షలవల్ల గుండెపోటు, టిబి, కేన్సర్ లాంటి వ్యాధులను ముందుగానే పరీక్షించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని గ్రామీణ ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. గర్భస్థ లింగ నిర్ధారణ చేయడం, చేయాలని కోరడం కూడా నేరమని డిఎంఅండ్‌హెచ్‌ఓ స్పష్టం చేశారు. దీనికి పాల్పడినవారికి పిసిపిఎన్‌డిటి చట్టం ప్రకారం 3-5 ఏళ్ల జైలు శిక్ష, రూ.50వేలు నుంచి లక్ష వరకు జరిమానా విధించడం జరుగుతుందని చెప్పారు. జిల్లాలో 15 ప్రభుత్వ, 81 ప్రయివేటు స్కానింగ్ సెంటర్లు ఉన్నాయని తెలిపారు. ప్రతీ స్కానింగ్ సెంటర్లో, గర్భస్థ లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమని తెలిపే ఫ్లెక్సీలను విధిగా ఏర్పాటు చేయాలని చెప్పారు. స్కానింగ్ సెంటర్లు ఇచ్చే బిల్లులు, రిపోర్టులపైన ఈ విధంగానే ముద్రించాలని సూచించారు. అలాగే వివిధ రకాల స్కానింగ్ ఛార్జీలను తెలిపే బోర్డులను తెలుగు, ఇంగ్లీషు భాషల్లో తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని అన్నారు. ఇలా రెండు రకాల బోర్డులను ఏర్పాటు చేయని స్కానింగ్ సెంటర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రిజిస్ట్రేషన్ లేని స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలను తీసుకుంటామని తెలిపారు. ప్రతీ స్కానింగ్ సెంటర్‌లో ఫారం-ఎఫ్ రిపోర్టులను ఆన్‌లైన్లో తప్పనిసరిగా అప్లోడ్ చేయాలని, ప్రతీనెలా వాటిని తమ కార్యాలయంలో అందజేయాలని డిఎంఅండ్‌హెచ్‌ఓ సూచించారు.

వేలిముద్రలు అరిగిపోయిన వారికి వెసులుబాటు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జిల్లాలో చేతి వేలి ముద్రలు పడని వృద్ధులకు మరియు కొంతమంది గృహనిర్మాణ కార్మికులకు రేషన్ జారీ ప్రక్రియలో ఎటువంటి ఇబ్బంది లేకుండా పంపిణీ చేయు ఉద్దేశ్యం తో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం జిల్లా జాయింటు కలెక్టర్ వారి చేతుల మీదుగా జిల్లాలోని 310 యం. డీ.యు. ఆపరేటర్ లకు ఐరిస్ పరికరాలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ పరికరం ఉపయోగించి సంబంధిత కార్డు దారులు తమ కనుపాపలు నమోదు ద్వారా రేషన్ సరుకులు పొందవచ్చును. ఈ విధానం వలన రేషన్ పంపిణీ శాతము ఇంకను మెరుగు పరచవచ్చునని తెలియపరిచారు.

మదనపల్లెలో ప్రైవేటు బస్సు బోల్తా.. 63మందికి గాయాలు

అన్నమయ్య జిల్లా మదనపల్లెలో రోడ్డు ప్రమాదం జరిగింది. బెంగళూరు నుంచి తిరుపతికి వస్తున్న ఓ ప్రైవేటు బస్సు కూకుటిమానగడ్డ సమీపంలో కారును వెనక నుంచి ఢీకొట్టి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో 56 మందికి స్వల్ప గాయాలు కాగా.. మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను 108 వాహనంలో మదనపల్లె ప్రభుత్వాస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. తీవ్రంగా గాయపడిన ఏడుగురిని మెరుగైన వైద్యం కోసం తిరుపతిలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు.

విషయం తెలుసుకున్న మదనపల్లె ఆర్డీవో మురళి, డీఎస్పీ శేషప్ప, పోలీసు సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అనంతరం ఆసుపత్రికి వద్దకు వెళ్లి క్షతగాత్రులను పరామర్శించారు. వారికి మెరుగైన వైద్య అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. బైపాస్సార్ కంటి వెలుగు పథకం కింద అవ్వా- తాతలకు కంటి పరీక్షలు, శస్త్రచికిత్సలు నిర్వహించాలన్నారు. జిల్లాలో అంగన్వాడీ ఖాళీలను భర్తీ చేయాలని, నూతనంగా నిర్మిస్తున్న అంగన్వాడీ భవనాల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తిచేయాలని కలెక్టరు అధికారులను ఆదేశించారు. ఐదు సంవత్సరాల లోపు ఉన్న పిల్లలందరికీ తప్పనిసరిగా ఆధార్ నమోదు చేయాలన్నారు. ప్రధానంగా విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న జగనన్న విద్యా కానుక కిట్టు(జేవీకే) పాఠశాలలు తెరిచిన వెంటనే అందించేందుకు అధికారులు ప్రణాళికాయుత చర్యలు చేపట్టాలన్నారు. జేవీకే కిట్లను స్టాక్ పాయింట్లు నుంచి అన్ని మండల కేంద్రాలకు వెంటనే తరలించాలని కలెక్టరు అధికారులను ఆదేశించారు. మనబడి- నాడు నేడు కింద చేపట్టిన రెండో దఫా పనులపై దృష్టి పెట్టి గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ కృతికాశుక్లా అధికారులను ఆదేశించారు.

పీడియో కాన్ఫరెన్స్ డీఎం అండ్ హెచ్వో డా. ఆర్.రమేష్, డీసీహెచ్ఎస్ డా. విష్ణువర్ధిని, ఆరోగ్యశ్రీ సమన్వయకర్త డా. పి.రాధాకృష్ణ, ఐసీడీఎస్ పీడీ కె.ప్రవీణ, సీపీవో పి.త్రినాథ్, డీఈవో కేవీస్వీఎన్ అన్నపూర్ణమ్మ గ్రామీణ నీటి సరఫరా, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, కాకినాడ, పెద్దాపురం డీఎల్డీవోలు తదితరులు హాజరయ్యారు.

విద్యాకానుక కిట్లపై కలెక్టర్ సమీక్ష

కాకినాడ, (విశాఖ సమాచారమ్): ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న జగనన్న విద్యా కానుక కిట్లను పాఠశాలలు తెరిచిన వెంటనే విద్యార్థులకు అందించేందుకు ప్రణాళికాయుత చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్.జవహర్ రెడ్డి..రాష్ట్ర ఉన్నతస్థాయి అధికారులతో కలిసి గురువారం అమరావతి నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లు, కాకినాడ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా.. జిల్లా స్థాయి వివిధ శాఖల అధికారులతో కలిసి హాజరయ్యారు. జగనన్నకు చెబుదాం, వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించి..ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్, ఫీవర్ సర్వే, ఎన్సీడీ సర్వే వివరాలు, బైపాస్సార్ కంటి వెలుగు పథకం కింద అవ్వా-తాతలకు చేస్తున్న కంటి శస్త్రచికిత్సలు, బైపాస్సార్ విలేజ్ క్లినిక్ నిర్మాణ పనుల్లో పురోగతిపై మహిళా శిశు సంక్షేమానికి సంబంధించి అంగన్వాడీ ఖాళీల భర్తీ, నిర్మాణ దశలో ఉన్న అంగన్వాడీ భవనాల పురోగతిపై పాఠశాల విద్యా శాఖకు సంబంధించి డ్రాప్ అవుట్స్, జగనన్న విద్యా కానుక, మన బడి నాడు-నేడు రెండో దశ పనులు, పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, పది, ఇంటర్ పరీక్షల్లో తప్పిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహణపై గ్రామ/వార్డు సచివాలయాల్లో స్పందన, గడప గడపకు మన ప్రభుత్వం అర్జీల పరిష్కారం వంటి ఇతర ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాలపై సీఎస్ జవహర్ రెడ్డి..కలెక్టర్లతో సమీక్షించారు.

అనంతరం కలెక్టర్ కృతికా శుక్లా..అధికారులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ విధానం సక్రమంగా అమలయ్యే విధంగా వైద్య అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. బైపాస్సార్ కంటి వెలుగు పథకం కింద అవ్వా- తాతలకు కంటి పరీక్షలు, శస్త్రచికిత్సలు నిర్వహించాలన్నారు. జిల్లాలో అంగన్వాడీ ఖాళీలను భర్తీ చేయాలని, నూతనంగా నిర్మిస్తున్న అంగన్వాడీ భవనాల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తిచేయాలని కలెక్టరు అధికారులను ఆదేశించారు. ఐదు సంవత్సరాల లోపు ఉన్న పిల్లలందరికీ తప్పనిసరిగా ఆధార్ నమోదు చేయాలన్నారు. ప్రధానంగా విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న జగనన్న విద్యా కానుక కిట్టు(జేవీకే) పాఠశాలలు తెరిచిన వెంటనే అందించేందుకు అధికారులు ప్రణాళికాయుత చర్యలు చేపట్టాలన్నారు. జేవీకే కిట్లను స్టాక్ పాయింట్లు నుంచి అన్ని మండల కేంద్రాలకు వెంటనే తరలించాలని కలెక్టరు అధికారులను ఆదేశించారు. మనబడి- నాడు నేడు కింద చేపట్టిన రెండో దఫా పనులపై దృష్టి పెట్టి గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ కృతికాశుక్లా అధికారులను ఆదేశించారు.

పీడియో కాన్ఫరెన్స్ డీఎం అండ్ హెచ్వో డా. ఆర్.రమేష్, డీసీహెచ్ఎస్ డా. విష్ణువర్ధిని, ఆరోగ్యశ్రీ సమన్వయకర్త డా. పి.రాధాకృష్ణ, ఐసీడీఎస్ పీడీ కె.ప్రవీణ, సీపీవో పి.త్రినాథ్, డీఈవో కేవీస్వీఎన్ అన్నపూర్ణమ్మ గ్రామీణ నీటి సరఫరా, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, కాకినాడ, పెద్దాపురం డీఎల్డీవోలు తదితరులు హాజరయ్యారు.

బ్రహ్మర్షి' రఘుపతి వెంకటరత్నం నాయుడు వర్ధంతి. (మే 26)

తెలుగు నేలపై సాంఘిక సంస్కరణలు ప్రవేశపెట్టి బ్రహ్మర్షి గా గౌరవాలందుకున్న రఘుపతి వెంకటరత్నం నాయుడు మచిలీపట్నం (బందరు) లో అక్టోబర్ 1 ,1862 లో జన్మించారు. తండ్రి రఘుపతి అప్పయ్య నాయుడు, తల్లి శేషమ్మ. వెంకటరత్నం నాయుడు తండ్రి ఉద్యోగ రీత్యా చాలాకాలం ఉత్తర భారతంలో ఉన్నందున హిందీ, ఉర్దూ, పర్షియన్ భాషలలో చక్కని ప్రతిభ కనబర్చేవారు. సంఘం ఆధ్యాత్మికంగా ముందంజ వేయాలని విశ్వసించిన నాయుడు సుఫీ వేదాంతాన్ని, హిందూ క్రైస్తవ మత సిద్ధాంతాలను బాగా ఆకళించుకున్నారు. 1884 లో శేషమాంబ తో వీరు వివాహం చేసుకున్నారు. 1891 ఎం. ఏ., 1897 లో ఎల్.టి పూర్తిచేసి ఉపాధ్యాయ వృత్తి లో కొనసాగారు. మద్రాసు పచ్చయప్ప కళాశాల, బందర్ నోబుల్ కళాశాలల్లో ఉపన్యాసకునిగా పనిచేశారు. వివిధ కళాశాలల్లో ప్రధానాచార్యులుగా పనిచేశారు. 1905-29 మధ్య కాలంలో పిఠాపురం లో కళాశాల ప్రధానోపాధ్యాయులు గా పనిచేసి యువకులకు అండునా పేద విద్యార్థులకు విద్యను అందించారు. ముట్నూరి కృష్ణారావు, భోగరాజు పట్టాభి సీతారామయ్య మొదలైన వారు వీరి శిష్యులే. పిఠాపురం రాజా వారు వీరిని గురువుగా గౌరవించారు. 1911 సంవత్సరంలో కాకినాడ లోని పిఠాపురం మహారాజా కళాశాలలో మొదటిసారిగా మహిళలను చేర్చుకుని సహ విద్యకు దారి చూపారు. నాటి ప్రభుత్వం దివాన్ బహదూర్, సర్ బిరుదులనిచ్చింది. వీరు మధ్య నిషేధ ఉద్యమం సాగించారు. 1923 లో మద్రాసు రాష్ట్ర శాసన మండలి సభ్యులుగా ఉన్నప్పుడు మధ్య నిషేధం బిల్లు ప్రవేశ పెట్టనందుకు ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం మొదటి స్నాతకోత్సవం (1927) లో గౌరవ డాక్టరేట్ బహుకరింపబడింది. బ్రహ్మ సమాజోద్యమాన్ని తెలుగుదేశంలో వ్యాపింప చేశారు. విద్యావేత్త గా, సంఘ సంస్కర్తగా, హరిజనోద్ధారకునిగా వీరు ఎంతో సేవ చేశారు. సాంఘిక సంస్కరణల్లో విశేష కృషిచేసిన వీరు మే 26, 1939 న కాలధర్మం చెందారు.

డా. జె.వి.ప్రమోద్ కుమార్
పైడిమెట్ట, 9490833108.

నరేశ్- పవిత్రల 'మళ్లీపెళ్లి'.. కోర్టును ఆశ్రయించిన రమ్య రఘుపతి

మే 26న విడుదలకాబోతున్న 'మళ్లీపెళ్లి' సినిమా విడుదలను ఆపాలంటూ నరేశ్ భార్య రమ్య రఘుపతి న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి ఫ్యామిలీ కోర్టులో పిటిషన్ వేశారు. ఆ చిత్రంలోని సన్నివేశాలు తనని కించపరిచేలా ఉన్నాయని ఆమె పిటిషన్‌లో పేర్కొన్నారు. సినిమా విడుదలకు కొన్ని గంటలే సమయం ఉండడంతో కోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోనని అంతటా ఆసక్తి నెలకొంది.

మరోవైపు ఈ సినిమాపై నరేష్, పవిత్రా లోకేశ్‌లో ఓ టెలివిజన్ వేదికగా సినిమాపై తమ అభిప్రాయాన్ని పంచుకున్నారు. "మేము రిలేషన్‌షిప్‌లో ఉన్నాం. దాంతో కొన్ని ఊహాగానాలు కూడా వచ్చాయి. ఆ తర్వాత అన్ని విషయాలు మేం పంచుకున్నాం. మన లైఫ్ కోసం మనం పోరాడుతున్నాం. ఈ ప్రపంచంలో లక్షల మంది దంపతులు ఇదే పరిస్థితి ఎదుర్కొంటున్నారు. వాళ్లలో మేము (నరేష్-పవిత్ర) కూడా ఉన్నాం. సమాజానికి భయపడి బతకడం సరికాదు. అందుకే ఈ సినిమా చేయాలనుకున్నాం. ఇదొక ప్రయోగాత్మక చిత్రం. చాలా సన్నివేశాలు మా జీవితానికి దగ్గర ఉంటాయి. సెలబ్రిటీ కపుల్ ద్వారా చెబితే మరింత ప్రభావంగా ఉంటుందని దర్శకుడు ఎం.ఎస్. రాజు అభిప్రాయ పడ్డారు. అందుకు మేము కూడా అంగీకరించాం. అయితే, 'తప్పు మాది కాదు ఫలానా వాళ్లు చేశారు' అని మేము చెప్పాలనుకోవడం లేదు. అలా అనుకుంటే, మీడియా ముందుకు వచ్చి చెబుతాం. సినిమాగా తీయాల్సిన అవసరం లేదు. ఇది కేవలం ఎంటర్‌టైన్‌మెంట్ కోసం చేసింది మాత్రమే. అదే సమయంలో లక్షల మంది భావోద్వేగాలను కూడా పరిగణనలోకి తీసుకున్నాం" అని నరేష్, పవిత్రా లోకేశ్ అన్నారు.

నరేశ్, పవిత్ర లోకేశ్ ప్రధాన పాత్రల్లో దర్శకుడు ఎం.ఎస్. రాజు తెరకెక్కించిన చిత్రమిది. జయసుధ, శరత్‌బాబు, అన్నపూర్ణ తదితరులు కీలక పాత్రలు పోషించారు. నరేశ్, రమ్య రఘుపతికి మధ్య మనస్పర్థలు తలెత్తిన సంగతి తెలిసిందే. అదే సమయంలో నరేశ్.. పవిత్రతో చనువుగా ఉండడం హాట్‌టాపిక్‌గా మారింది. ఈ క్రమంలో నరేశ్ 'మళ్లీపెళ్లి' అంటూ సినిమాని ప్రకటించడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. తన జీవితంలో చోటుచేసుకున్న పరిణామాల ఇతివృత్తంగా ఈ సినిమాని తెరకెక్కించి ఉంటారని అనేకమంది భావించారు. ఇటీవల విడుదలైన టీజర్, ట్రైలర్లు చూసిన వారూ అదే అనుకున్నారు. అయితే, అది నరేశ్ లైఫ్ స్టోరీ కాదని, సినిమా చూస్తే అసలు విషయం అర్థమవుతుందని దర్శకుడు ఇటీవల ఓ సందర్భంలో తెలిపారు.

ఆటో కార్మికులపై ఆర్టీవో దాడులు ఆపాలి

ఆటో సంఘం నాయకుడు సత్యనారాయణ

ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): ఆర్టీవో అధికారులు ఆటో కార్మికులపై గత మూడు నెలలుగా ప్రతి ఆటో కార్మికుడి పై ఏదో విధంగా అక్రమ వసూలు చేస్తూ భారీ పెనాల్టీలు విధిస్తున్నారు. ఈ మేరకు ఆరిలోవ కార్యాలయంలో జోన్ ఆటో కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే. సత్యనారాయణ మాట్లాడుతూ ఆటో కార్మికులపై ఐదు వేల నుండి పాతిక వేల రూపాయల వరకు భారీ పెనాల్టీలు వేస్తు, వసూలు చేస్తున్నారని, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ లకు టార్గెట్లు పెట్టి ప్రభుత్వం దాడి చేయిస్తుందని రాబోయే వాహన మిత్ర పథకానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం డబ్బులు కూడాపెడుతుందా అని ప్రశ్నించారు. అంతేకాకుండా ఆటోనే జీవనోపాధిగా ఎంచుకొని బ్రతుకుతున్న మాపై ఇలాంటి దాడులు చేయించి వేలాది రూపాయలు వసూలు చేయడం దుర్మార్గం అన్నారు. తక్షణమే ఆటో కార్మికులపై చేస్తున్న ఆర్టీవో దాడులు ఆపాలని లేనిపక్షంలో ఆర్టీవో ఆఫీస్ ని ముట్టడిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరిలోవ ఆటో స్టాండ్ ల అధ్యక్షులు, కార్యదర్శులు సత్తిబాబు పెంకే సత్తిబాబు గాడు సూరిబాబు,సూరిబాబు, రమణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

గాంధీనగర్ శాఖా గ్రంథాలయంలో చిత్రలేఖనం పోటీలు

కాకినాడ, (విశాఖ సమాచారమ్): తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ కాకినాడ గాంధీనగర్ శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం కార్యక్రమంలో భాగంగా 18వ రోజు అయిన 25.5.2023 గురువారం నాడు పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించడం జరిగింది.

ఈ పోటీల్లో కాకినాడ నగరం లోని వివిధ పాఠశాలలకు చెందిన 40 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

ఈ చిత్రలేఖనం పోటీల్లో ప్రథమ బహుమతి పి. బంగారం, ఎనిమిదవ తరగతి, గాంధీనగర్ మున్సిపల్ హై స్కూల్, ద్వితీయ బహుమతి ఆర్ .ఆశ్రిత, 9వ తరగతి, తృతీయ బహుమతి టి. భరత్, ఎనిమిదో తరగతి, జిల్లా పరిషత్ హై స్కూల్, కన్సోలేషన్ బహుమతులు సుహాస్రి, 9వ తరగతి.

కాకినాడ గాంధీనగర్ శాఖ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో విద్యార్థులకు రిసోర్స్ పర్సన్ పి వీరబాబుచిత్రలేఖనం లో మెలకువలను వివరించడం జరిగింది.

గాంధీనగర్ శాఖ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు.

దూడ రాజుకు పలువురి నివాళి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శ్రీ స్వామి వివేకానంద సంస్థ ఉపాధ్యక్షులు స్వర్గీయ. దూడ రాజు సంతాప సభ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ముఖ్య అతిథిగా విచ్చేసిన దక్షిణ నియోజకవర్గం సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ ముందుగా రాజు చిత్రపటానికి పూలను సమర్పించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి వివేకానంద సంస్థ గౌరవ అధ్యక్షులు డాక్టర్ .జబీర్ అహ్మద్, లీడర్ పేపర్ వ్యవస్థాపకులు వి.వి. రమణ మూర్తి, యువ నాయకులు ద్రోణం రాజు, శ్రీ వాత్సవ, వాసుపల్లి కోదండరావు, సి.హెచ్. పోతురాజు, గజపతి స్వామి మక్కు అహ్మద్, సాయి బలరాం, యాసీన్ బాల్జి, ముజిబ్ ఖాన్ సంతాప సభ కార్యక్రమంలో పాల్గొని, రాజు ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం గణేష్ కుమార్ చేతుల మీదుగా పేదవారికి వస్త్రాలను పంపిణీ చేశారు . అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు ఎస్. అప్పారావు మాట్లా డుతూ, సంస్థ ఏర్పాటు దగ్గరనుంచి, ఇప్పటి వరకు సంస్థ అన్ని కార్యక్రమాల్లో తోడుగా ఉంటూ, సంస్థకు అండగా ఉంటూ, ఎప్పుడు శాంతంగా ఉంటూ, అందరి మన్ననలను పొందిన గొప్ప సేవకుడు మన దూడ రాజు. అలాంటి గొప్ప వ్యక్తిని కోల్పోవడం చాలా బాధాకరంగా ఉందని, అప్పారావు భావోద్వేగానికి లోనయ్యారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు మరియు దూడ. రాజు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

రోహిణి కార్తి మొదటి రోజునే వర్షాలు

నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): వేసవికాలంలో రోహిణి కార్తి అంటే రోట్లు బద్దలయ్యే ఎండలతో ప్రజలు ఇబ్బందులు పడుతూ ఉంటారు. ఒకప్రక్క ఉక్క పూత గాలి వెయ్యకపోవడం సూర్యుడు భగవగా మండడం తో అధిక ఉస్నోగ్రతలు నమోదు అవుతాయి కాని మొదటి రోజు పగలు అంతా ఎండ సాయంత్రం వర్షం కురిసింది.

పెద్దలు మొదటి రోజున వర్షం పడుట వల్ల ఈకార్తి అంతా అధిక ఉస్నోగ్రతాలు నమోదు అవుతాయని అంటున్నారు వాడగాలపులు ఎక్కువ గా ఉంటాయి.

కావున ముసలి వాళ్లు పిల్లలు తగు చర్యలు తీసుకోవాలని పడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు.ఈ వర్షం తో ప్రజలు అంతా హాయ్ గా చల్లదనాన్ని సాధరించి ఊపిరి పీల్చుకున్నారుమామిడి రైతులు కు పంట నష్టం ఉంటుంది ఇప్పుడు మామిడి ధరలు తగ్గుతున్నాయి.

విలేకరులు కావలెను

విశాఖ సమాచారమ్

తెలుగు దినపత్రికకు దిగువ తెలిపిన ప్రాంతములలో విలేకరులు కావలెను.
పాయకరావుపేట, కోటపురల్లు, అడ్డురోడ్డు, తాళ్లపాలెం, ఎస్.కోట, కొత్తవలస, పెందుర్తి, ఆనందపురం, తగరపువలస, విజయనగరం, శ్రీకాకుళం రూరల్.
సంప్రదించండి : 9393949345, 7013785256

Lawsons bay colony New/old flats for sale

NEW
One flat for one floor Premium construction
Each flat 1700 SFT, 3 BHK
All flats facing East.
Car parking lift generator available.
Loan facility available.
Ready to occupy, Very reasonable price.

Lawsons bay colony
Second sales 10:45 SFT, 2 BHK, North facing,
Lift car parking generator available,
5th floor, Contact me for further details.
Kadambari consultancy services
PSR Prabhu,
90 63 80 1556/ 8977901556

FLAT for SALE

MVP colony, 1250/ 1160 SFT
2Flats for sale, 2BHK, 2years old,
Floring granite, cupboards, modular kitchen,car parking,lift, generator available. South/North. facing, UDS 40, For details contact
KADAMBARI consultancy services.
PSR Prabhu,
9063801556, 8977901556 (wats up number)

We undertake construction works of Individual houses, Group houses, Apartments and all types of civil works.If any one required please contact me
Osr sastry
Sri sitarama constructions
Ph:9293169255

INDIVIDUAL HOUSE FOR SALE AT MADURAWADA

SOUTH FACING House 6 years old.
255 sqyrds LRS PAID G+1 House with bike and car parking.
150 mtrs from HIGHWAY.
GROUND floor::
2bhk with attached bathrooms
1st floor::
3bhk with attached bathrooms.
NOTE* :: SOUTH WEST ROAD sole HIT kept Ganesh statue.
Cost:: LAKHS Negotiable...
Call:: 8688623665 for more details.

క్లాసిఫైడ్స్, ప్రకటనల కొరకు సంప్రదించండి
8186030813

Looking for Builder/Developer.

10 Acres land available for sale Near Ghatkesar, Only for out rate or Half Development half Out rate. 3.5 Cr Per Acre, Inside ORR, Conservative Zone, Clear Title, Suitable for Villas, Suitable for Layout,
Further details contact me 8147212488

WANTED DISTRIBUTERS

Fitearly
Sugar Free

A food supplement powder to drink with milk to regain Energy. Purely without sugar and Very Very Tasty.

IQ Up-HG

A food supplement for school and college going GIRLS to Improve Memory power, Growth, balance Harmones and keep ENERGYTIC.

IQ Up-HB

An interesting and tasty food supplement for school and college going boys to improve concentration on study, sports, memory, IQ, fitness and keeps always ENERGYTIC.

These Three products are manufactured by shri Akella Subrahmanya Sharma, M.D., Herbindo pvt.ltd. Hyderabad.

* Marketing and Business promotion Support is offered for Distributors. Minimum Investment :
Rs. 25,000/- Only
Atractive profits and lagre Sales assured.
Contact : 9393949345
S.V.Rao, Visakhapatnam

Wanted Independent House

Madhurawada, kommadi, pm palem line lo individual house or villa purchase cheyutaku kavalenu. 200 -250 sq yards lo kavalenu. Budget 2 to 2.5 cr. Compound wall undali Car parking kuda undali. Please confirm me if anybody knows.
7989422831, 9652694110
my contact numbers

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Vsp City : 8186030813.